నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 18, ఏప్రిల్ 2026 | 16 పేజీలు






2లో..



# రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**అరైవ్-అలైవ్ కార్యక్రమంతో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన**

- బ్లాక్ స్పాట్ల పరిశీలనతో ప్రమాదాల నివారణకు చర్యలు
- ఓవర్ స్పీడ్, డ్రంక్ డ్రైవింగ్ వల్లే ఎక్కువ ప్రమాదాలు
- హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి - డీజి సౌమ్య మిశ్రా
- జిల్లాలో 45 ప్రమాద ప్రాంతాల గుర్తింపు - కలెక్టర్
- రహదారి హీరో'గా సహాయం చేసిన వ్యక్తికి సన్మానం
- రోడ్డు ప్రమాదాల తగ్గింపే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం - ఎస్పీ
- ఆకట్టుకున్న యమధర్మ రాజు ప్రదర్శన

సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యమిశ్రా పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా నుండి రోడ్డు భద్రత పై నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పిల్లలమర్రి,రాయినిగూడెం వద్ద బ్లాక్ స్పాట్స్ లను పరిశీలించిన తదుపరి రుద0గి కన్వెన్షన్ హాల్ నందు పోలీస్ శాఖ ఆద్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కోదాడ శాసన సభ్యురాలు నలమద పద్మావతి రెడ్డి,



2లో..

# మోగిన డిలిమిటేషన్ గడియారం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** మోత్కూరును ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా శక్తివంతమైన ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుం టోంది. 2026లో జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన (డిలిమిటేషన్) నేపథ్యంలో ఈ డిమాండ్ మరింత వేగం అందుకుంది. దశాబ్దాలుగా కొనసా గుతున్న ఈ ఆకాంక్షకు ఇప్పుడు అనుకూల రాజకీయ, పరిపాలనా పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఉద్యమకారులు భావిస్తున్నారు. గతంలో మోత్కూరు ఒక కీలక రాజకీయ కేంద్రంగా ఉన్నప్పటికీ, పునర్విభజనలో భాగంగా పలు నియోజకవర్గాల్లో విలీనమై ప్రత్యేక గుర్తింపును కోల్పోయింది. ఈ నిర్ణయంతో అభివృద్ధి పరంగా వెనుకబడినట్లు స్థానిక ప్రజలు భావిస్తూ వచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల పెంపు అంశం చర్చలో ఉండటంతో మోత్కూరుకు మళ్లీ అవకాశాలు మెరుగవుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

- నెరవేరనున్న చిరకాల ప్రజల ఆకాంక్ష
- రాజకీయాలకు బ్రేక్..
- మోత్కూరు కోసం అడుగులు వేస్తున్న అఖిలపక్షం
- ఏకతాటిపైకి అఖిలపక్ష
- మోత్కూరు కోసం చరిత్రాత్మక కదలిక!
- పాలకులకు పట్టు బిగించిన ప్రజలు..
- డిలిమిటేషన్ వేళ అఖిలపక్ష ఐక్యతతో ఊపందుకున్న ఉద్యమం
- గణాంకాలతో ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి

# త్వరలో ఉత్తమ్ పద్మావతికి రాష్ట్రస్థాయి పదవి?

సూర్యాపేట బ్యూరో, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం నిర్వహించిన 'అరైవ్-అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం ఆసక్తికర చర్చలకు దారితీసింది. రుద్రంగి కన్వెన్షన్ హాల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్



2లో..

# బాతులు మేపేందుకు 5 ఏండ్ల కొడుకును రూ. 70 వేలకు విక్రయించిన తండ్రి



16వ పేజీలో..

**భిక్షాటన కోసం మరో 15 మంది చిన్నారులను విక్రయించినట్లు ఆరోపణలు**

మిర్యాలగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

కన్న వారే కాల యముళ్లుగా మారుతున్నారు. దాంపత్యంలో ఒడి దుడుకులు... అనుమానాలతో దంపతులు తమతో పాటు తమ సంతానాన్ని చంపుకుంటున్న పరిస్థితులు సమాజాన్ని కలచి వేస్తుండగా....డబ్బుల కోసం కన్న తండ్రే తన పిల్లలను అమ్ముకుంటున్న విషయం మిర్యాలగూడ పరిధిలోని దామరచర్ల మండలంలోని బాలాజీ తండాలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది.

# ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలి

**వడగాల్పులపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు : కలెక్టర్. బి .చంద్రశేఖర్**

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త .ఏప్రిల్ 17

అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశిం చారు. ఇందుకుగాను తక్షణమే వడగాలవులపై జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు.



2వ పేజీలో..

# రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

మొదటి పేజీ తరువాయి..

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదలతో ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారని, ఈ నేపథ్యంలో రోడ్డు భద్రత ను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకై అవగాహన కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. రోడ్డు మీద అజాగ్రత్తగా ప్రయాణం చేస్తే ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని, ఓవర్ స్పీడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, సీట్ బెల్ట్ లేకుండా నిర్లక్ష్యంగా వాహనాలను నడపడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దేశంలో 2023లో రోడ్డు ప్రమాదలలో 4.5లక్షల మంది మృత్యువాత పడ్డారని వివరించారు. ముఖ్యంగా యువత ఓవర్ స్పీడ్ తో వాహనాలను నడుపుతూ ప్రమాదలకు గురవుతున్నారని, ఓవర్ స్పీడ్ వెళ్లకుండా జాగ్రత్తగా వాహనం నడిపితే దాదాపు 50శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. అదే విధంగా సెల్ ఫోన్ నడుపుతూ వాహనాలను డ్రైవింగ్ చేయరాదని, సీట్ బెల్ట్ ధరిస్తే ఆక్సిడెంట్ సమయంలో ప్రాణాలను నిలిచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు వీటిని ఆచరణ చేస్తే చాలని వీటితోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రయాణ సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ జాగ్రత్తగా ప్రమాద నివారణ చర్యలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యత గా ఉంటూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రాణాలను నిలుపుకోవాలని, ముఖ్యంగా డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సూర్యాపేట జిల్లాకు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రాణాలకు కాపాడాలని సంకల్పం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో భద్రతగా గమ్య స్థానాలకు చేరుకోవడమే అరైవ్ - అలైవ్ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. జిల్లాలో దాదాపు 200కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు, 3600కిలో మీటర్ల మేరకు గ్రామీణ రోడ్లు విస్తరించి ఉన్నాయని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేల సూర్యాపేట జిల్లాలో రోడ్డు భద్రతపై వివిధ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదలతో అనేక మంది చనిపోతున్నారని 2023 సంవత్సరంలో 257 మంది, 2024 లో 278 మంది, 2025లో 230మంది, 2026 ఏప్రిల్ వరకు 78 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించినట్లు తెలిపారు. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ సేఫ్టీ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి కోల్పోతే కుటుంబం అంత రోడ్డు మీద పడుతుందని కావున రోడ్డు ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ రోడ్డు సేఫ్టీ కమిటీ, మండల స్థాయిలో మండల రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా 45 బ్లాక్ స్పాట్ లను గుర్తించి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాలలోని రోడ్ల పై లోపాలను గుర్తిస్తే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాటి సమాచారం అందించాలని కోరారు. సీట్ బెల్ట్, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయకూడదని గ్రామాలలో తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**అరైవ్ - అలైవ్ అద్భుతమైన కార్యక్రమం :**

జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాద గణాంకాలు పరిశీలిస్తే ఆవేదన కలుగుతుందని, అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం అద్భుతమైనదని దీని ద్వారా ప్రజలు మరింత చైతన్యమంత అవుతున్నారని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర పోలీస్ శాఖకు అభినందనలు తెలియజేస్తున్నాని తెలిపారు. అరైవ్ అలైవ్ అనేది ఒక పదం కాదు ఇది ఒక మహా ఉద్యమం అన్నారు. వాహనదారులు ప్రజలు యువత ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో రహదారి నియమాలు పాటించాలని పోలీసు వారి సూచనలు పాటించాలని ట్రాఫిక్ నియమయ నిబంధనలు పాటించాలని కోరారు. ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ప్రమాదం మరణాలను నివారించవచ్చని తెలిపారు. ప్రమాద సంఘటనలు జరిగినప్పుడు అక్కడ ఉన్న ప్రజలు స్పందించి క్షతగాత్రులకు సహకారాలు అందించాలని త్వరితగతిన ఆసుపత్రులకు తరలించాలని తెలిపారు.

**రోడ్డు భద్రత పై విస్తృత కార్యక్రమాలు :**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రత నియమాల పట్ల విస్తృత అవగాహన కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ ముందుకు పోతున్నామన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం నాలుగు లక్షల పైగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, సూర్యాపేట జిల్లాలో గత సంవత్సరం 600 పైగా రోడ్డు ప్రమాదాలు సంభవించగా 230 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. రోడ్డు ప్రమాద సమయంలో ప్రమాదాలు సంభవించకుండా ప్రతి ఒక్కరు సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించడం సాధ్యమైతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రమాద సంఘటనలో బాధితులకు సహాయ సహకారాలు అందించాలని అలాంటివారిని రహదారి హీరోగా గుర్తించి ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు.రోడ్డు భద్రతపై గ్రామాలు, మహిళా సంఘాలు తీర్మాన పత్రాలను అధికారులకు అందించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమ ద్వారా గ్రామాలలో ప్రజలు, మహిళా సంఘాలు చైతన్యవంతం అవుతున్నాయి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ గ్రామాల సర్పంచులు వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా వాహనాలు నడుపుతామని, మా కుటుంబ సభ్యులు, మా గ్రామ ప్రజలు హెల్మెట్ సీట్ బెల్ట్ దరిస్తారని తీర్మానాలు చేసి తీర్మాన పత్రాలను జిల్లా అధికారులకు అందించారు.రోడ్డు ప్రమాద ఘటనలో సహాయ సహకారాలు అందించిన వ్యక్తికి సన్మానం. చివ్వెంల మండల పరిధి జాతీయ రహదారి 65 ఎపర్ల ముత్యాలమ్మ గుడి వద్ద ఏసీ డీసీఎం, టాటా ఏసీ రోడ్డు ప్రమాదం సంభవించగా సంఘటనలు క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించి 108 కి, పోలీసు వారికి వేగంగా సమాచారం అందించిన వాళ్లభాపురం గ్రామానికి చెందిన రవీందర్ అనే వ్యక్తిని ఈ సందర్భంగా అధికారులు సన్మానించారు. రోడ్డు ప్రమాద సంఘటనల్లో స్పందించి సహకారాలు అందించే వారిని రహదారి హీరోగా కీర్తించడం జరుగుతుంది. ఆకట్టుకున్న పోలీసు కళాబృందం నాటకం ప్రదర్శన. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన భూలోకం, యమలోకం అనే నాటక ప్రదర్శన ఆకట్టుకున్నది. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈ నాటక ప్రదర్శన నందు వివరించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం గురించి నాటక ప్రదర్శన ద్వారా వివరించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన మద్యం మత్తులో వాహనాలు నడిపిన జరిగే ప్రాణాపాయం గురించి ప్రదర్శనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలకు మీడియా ప్రతినిధులకు హెల్మెట్స్ ను అందించి ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించి ప్రయాణించాలని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రీయ గీతంతో ప్రారంభమైన కార్యక్రమం జనగణమనతో ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ డిఐజి శ్రీనివాసరావు, ఆర్టీసీ డిఎం సునీత, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్, సూర్యాపేట కోదాడ తిరుమలగిరి నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు మున్సిపల్ కమిషనర్లు,పోలీస్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మోగిన డిలిమిటేషన్ గడియారం

మొదటి పేజీ తరువాయి..

**అఖిలపక్ష ఐక్యత , ఉద్యమానికి బలం...**

మోత్కూరు డిమాండ్‌కు ప్రత్యేకత ఏమిటంటే, ఇది రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల మద్దతు పొందుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఒకే వేదికపైకి రావడం అరుదైన పరిణామంగా నిలిచింది.మోత్కూరు నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాలు, అవగాహన సదస్సులు, భారీ ర్యాలీలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు.గ్రామ స్థాయిలో కూడా ఈ ఉద్యమం విస్తరించింది. సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు, ఉద్యోగ సంఘాలు, యువజన సంఘాలు కలిసి తీర్మానాలు ఆమోదిస్తూ తమ మద్దతు ప్రకటిస్తున్నాయి. పలు గ్రామపంచాయతీలు ఇప్పటికే ప్రత్యేక నియోజకవర్గానికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు పంపించడం గమనార్హం.

**డిలిమిటేషన్ ప్రక్రియ పైననే ఆశలు..**

దేశవ్యాప్తంగా జరగనున్న డిలిమిటేషన్ ప్రక్రియపై ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది. ఇది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే ప్రక్రియ కావడంతో తక్షణ నిర్ణయం వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి . ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని మోత్కూరు అసెంబ్లీ స్థానాన్ని ఏర్పాటు కోసం జేఏసీ ఆధ్వర్యంలో అడుగులు వేస్తున్న ఉద్యమకారులు విశ్వసిస్తున్నారు. కొత్తగా ఏర్పడే నియోజకవర్గాల్లో మోత్కూరుకు ప్రాధాన్యం దక్కేలా ప్రజాప్రతినిధులు, మేధావులు సంయుక్తంగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. రాష్ట్ర, కేంద్ర స్థాయిలో ప్రతిపాదనలు సమర్పించే దిశగా కసరత్తు కొనసాగుతోంది.రాజకీయంగా కీలక అంశం... రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మోత్కూరు డిమాండ్ రాజకీయంగా కీలకంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. పలు పార్టీలు ఈ అంశంపై సానుకూల సంకేతాలు ఇస్తున్నప్పటికీ, స్పష్టమైన హామీల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గరపడే కొద్దీ ఈ డిమాండ్ మరింత ఉద్ధృతం అయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

**భవిష్యత్ కార్యాచరణ...**

ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి నియోజకవర్గ సాధన సమితి పలు కార్యాచరణలు రూపొందించింది.భారీ ప్రజా ర్యాలీలు,జిల్లా కేంద్రంలో ధర్నాలు,ప్రజాప్రతినిధులతో సమావేశాలు,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతిపత్రాలు ,ఇవి వచ్చే రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి సాధన సమితి ముందుకు వెళుతుంది.మోత్కూరు ప్రత్యేక నియోజకవర్గ డిమాండ్ ఇప్పుడు కేవలం అభివృద్ధి అంశంగా కాకుండా, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా మారింది. అఖిలపక్ష ఐక్యత, గణాంక ఆధారాలు, ప్రజా మద్దతుతో కలిసివచ్చిన ఈ ఉద్యమం రాబోయే రోజుల్లో ప్రభుత్వ నిర్ణయాలపై గణనీయ ప్రభావాన్ని చూపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతుందా లేదా అన్నది డిలిమిటేషన్ ప్రక్రియపై ఆధారపడి ఉన్నప్పటికీ, మోత్కూరు ప్రజల సంకల్పం మాత్రం మరింత దృఢంగా మారుతోంది.

# ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

వడగాల్పుల పై శుక్రవారం ఆయన జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వాతావరణ శాఖ ప్రకారం నల్గొండ జిల్లాలో ఏప్రిల్ నుండి జూన్ వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది , ఈ వారంలోనే 41 నుండి 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, రాత్రి సమయాలలో ఆకాశం మబ్బులతో కమ్ముకొని ఉంటుందని చెప్పారు. వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, ఉపాధి కూలీలు, రవాణా రంగంలో పనిచేసే డ్రైవర్లు, మున్సిపల్ సానిటరీ వర్కర్లు, అలాగే పశువులు, పక్షులు అడవులలో ఉండే మృగాలు అధిక ఉష్ణోగ్రతల ప్రభావానికి గురయ్యే ఆస్కారం ఉన్నట్లు తెలిపారు .వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వడగాల్పులపై మున్సిపల్ ,గ్రామస్థాయిలో ఇదివరకే కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీలు గ్రామాలలోని ప్రజలు వడదెబ్బ కు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని చెప్పారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 వరకు ఎవరు బయట తిరుగువద్దని, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ,తలపై టోపీ ధరించాలని, నీళ్ల బాటిల్ ,ఓఆర్ ఎస్ పాకెట్లు వెంట ఉంచుకోవాలని, అలాగే అన్ని అంగన్వాడీ కేంద్రాలు,పీహెచ్ సి కేంద్రాలలో తగినన్ని ఓ ఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలని అన్నారు.

ప్రతి గ్రామంలో అలాగే పట్టణాలలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో దాతల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి, అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా చలివేంద్రాలు పెట్టించాలన్నారు .గ్రామ స్థాయిలో పనిచేసే విలేజ్ శానిటేషన్ కమిటీ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు .ఈనెల 18న గ్రామస్థాయిలో వడగాల్పుల పై అవగాహన శిబిరాలు నిర్వహించాలని, వడదెబ్బ సోకితే ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆలోచించాలని, వడదెబ్బకు గురైనప్పుడు చేయవలసిన ,చేయని కూడని వాటిపై అవగాహన కల్పించాలని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా చేయవలసిన, చేయకూడని వాటిపై సమాచారం రూపొందించాలని, వడగాల్పు పులపై ఆర్డీవోలు, తహసిల్దారులు ప్రతిరోజు నివేదిక పంపించాలని, అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు సంభవించకుండా చుట్టుపక్కల గ్రామపంచాయతీలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో ఉన్న పశువుల తొట్లను ఉపయోగంలోకి తీసుకురావాలని, అధిక లోడు కారణంగా ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా ముందే అప్రమత్తంగా ఉండాలని, అన్ని అత్యవసర శాఖలు అందుబాటులో ఉండాలని, ప్రత్యేకించి కార్మిక శాఖ ద్వారా కూలీలు పనిచేసే చోట అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ప్రజలకు వడగాలుపులపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి వడదెబ్బకు గురి కాకుండా చూడాలన్నారు. పత్రికలు ,చానళ్ళ, సోషల్ మీడియాలో వడ్డదెబ్బపై విస్తృత ప్రచారం కల్పించాలని, అలాగే ప్రజలు వేసవిలో నూనె ఎక్కువగా ఉండే వస్తువులను, వేపుళ్లను తినకుండా సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలి, వదులు దుస్తులు, కాటన్ దుస్తులు వేసుకోవాలని, జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కూడా అవసరమైన ఓ ఆర్ ఎస్ పాకెట్లు, తాగునీరువంటివి ఏర్పాటు చేయాలన్నారు. వడగాల్పులకు సంబంధించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251422 లేదా వాట్సాప్ నంబర్ 6305951279 కు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. ధాన్యం సేకరణ పై సమీక్షి స్తూ ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ధాన్యం సేకరణ ను ప్రవేశించాలని, కొనుగోళ్లతో పాటు, రవాణా పెంచాలని, మిల్లర్లు వెంటవెంటనే ధాన్యాన్ని అన్లోడ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, ఓపి ఎమ్మెస్ ఎంట్రీస్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు రెవిన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడారు

# త్వరలో ఉత్తమ్ పద్మావతికి రాష్ట్రస్థాయి పదవి.?

మొదటి పేజీ తరువాయి..



పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిరం రాజేశ్వరరావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే పద్మావతి త్వరలో రాష్ట్రస్థాయిలో కీలక పదవి చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. దీంతో కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజల్లో ఈ అంశంపై చర్చ మొదలయ్యింది. ఈ విషయంపై స్పందించిన ఉత్తమ్ పద్మావతి అలాంటి విషయం ఏదీ లేదని స్పష్టం చేశారు. రాజేశ్వరరావు తనపై ఉన్న అభిమానంతోనే అలా చెప్పారని, ప్రస్తుతం రాష్ట్రస్థాయి పదవి చేపట్టే అంశం లేదని తెలిపారు. అయితే, అలాంటి అవకాశం వస్తే మంచిదే కదా అని నవ్వుతూ వ్యాఖ్యానించారు.ఈ పరిణామం జిల్లా పోలీసు అధికారులతో పాటు ప్రజల్లో ఆసక్తిని రేకెత్తించింది.

## ఆర్యవైశ్యుల అన్న ప్రసాద వితరణ......

రాజాపేట ఏప్రిల్ 17 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలో శుక్రవారం ఆర్య వైశ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆధ్వర్యంలో ఆలయం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పెద్దల జ్ఞాపకార్థం ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమాన్ని ప్రతి అమావాస్య రోజు చేపడుతుండగా పాల్గొన్న పలువురు ప్రత్యేకంగా అభినందించారు. మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి నైవేద్య సమర్పణ అనంతరం కార్యక్రమాన్ని నిర్వహించగా రాజపేట పట్టణంలోని ఆర్య వైశ్యులు పాల్గొని అన్న ప్రసాద వికరణ చేశారు.

## అర్థరహిత విమర్శలు మానుకోవాలి....



రాజాపేట ఏప్రిల్ 17 ప్రభాతవా

చల్లూరు క్రష్ ఆర్ విషయంలో సవాల్ స్వీకరించి చర్చకు రావాలి తప్ప, విషయాన్ని పక్కతో ఒక పట్టించే విధానాలు మానుకోవాలని రాజపేట మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. శుక్రవారం రాజాపేట లో విలేకరుల సమావేశంలో మండల ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు. కలెక్టర్ జర్నలిస్టులు అఖిలపక్ష రాజకీయ పార్టీల సమక్షంలో చల్లూరు క్రషర్ వద్ద చర్చకు సిద్ధమని కల్లూరి రామచంద్ర రెడ్డి ప్రకటన చేయగా మళ్లీ బహిరంగ చర్చకు సిద్ధమేనా? అంటూ కాంగ్రెస్ శ్రేణులు ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. చల్లూరు క్రషర్ వ్యవహారంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బహిరంగ చర్చకు సిద్ధమని చేసిన సవాల్ పై నిలబడాలని, క్రషర్ వ్యవహారం అంతా విచారణ జరిపించి, ఆలేరు ప్రజలకున్న అనుమానాలను నివృత్తి చేసి, చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాజీ డైరెక్టర్ చింతలపూడి వెంకటరామిరెడ్డి, గోపగాని యాదగిరి గౌడ్,, ఎరుగోకుల జశ్వంత్,, బొంగోని ఉప్పలయ్య,, బెడద వీరేశం నరసాపురం మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి ఎమ్మ భాస్కర్ గంధమల్ల సురేష్ సతీష్ విష్ణు గొల్ల రాజయ్య ఉపేందర్ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీల ఆకాంక్షలు నెరవేర్చేది టిఆర్పీ: మల్లన్న

ఆలేరు, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):



తెలంగాణ బీసీల ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చే పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ) అ ని నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. శుక్రవారం ఆలేరు మండల కేంద్రంలో నిర్వహించిన టిఆర్పీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహనీయులు చాకలి ఐలమ్మ, ఒట్టే ఓబన్న, స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కులగణాల లెక్కలు బయటపడుతున్నాయని, ఓసీ జనాభా శాతం తగ్గుతుండటం బీసీల ఐక్యత పెరుగుతున్న సంకేతమని అన్నారు. రాష్ట్రంలో బీసీలు 81 శాతం ఉన్నప్పటికీ రాజకీయంగా వెనుకబాటులోనే ఉన్నారని, ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదికలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయని తెలిపారు. బీసీలను రాజకీయ శక్తిగా తీర్చిదిద్దే దిశగా టిఆర్పీ ముందుకు సాగుతోందని చెప్పారు. 2029 ఎన్నికల్లో ఆలేరు గడ్డపై టిఆర్పీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేసిన మల్లన్న, బీసీలు ఐక్యంగా ఆలేరు నుంచే జైత్రయాత్ర ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ మూడు పార్టీలు కలిసి ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. మహిళల రిజర్వేషన్ల విషయంలో బీసీ మహిళలకు అన్యాయం జరుగుతోందని, లక్షలాది బీసీ మహిళలు ఉన్నప్పటికీ అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. బీసీల అభివృద్ధి, రాజకీయ సాధికారత టిఆర్పీ ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. బీసీల రాజ్యం రావాలంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు, జూన్ 2న పాదయాత్రలు నిర్వహించి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో టీ ఆర్ పి జిల్లా అధ్యక్షులు కొనిదెల నర్సింహులు, జిల్లా మహిళా నాయకురాలు కీర్తన, పట్టణ అధ్యక్షులు చెక్క రవి, ఉపాధ్యక్షులు కొండా పరమేశ్వర్, సంగు రాజు, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత పై అవగాహన



మోటకొండూర్, ఏప్రిల్ 17, ప్రభాత వార్త:

పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రహదారి భద్రత పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎస్సై అశోక్ కుమార్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ యాదవ్ ఆదేశాను సారం అర్రీవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మోట కొండూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రైమింగ్, ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ పై అవగా హన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్సు వాహనానికి సమాచారం అందించి ప్రమాద బాధితులకు ఓదార్పు ధైర్యం కల్పిస్తూ ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రులకు తరలించాలని తెలిపారు. తలకు, గుండేకు దెబ్బలు తగిలినట్లైతే సి పి ఆర్ చేస్తూ గుండెలో కదలికలు తేవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ విజయ్, సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వంగాల నికిత మహేం దర్, మాజీ ఎం పీ టీ సీ బాల్ద లింగం, అనంతుల పాండు రంగారెడ్డి, గాజుల బాలరాజు గౌడ్, బోట్ల శ్రీను, ప్రాథమికఆరోగ్య కేంద్ర సిబ్బంది, పోలీసు సిబ్బంది, వార్డ్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజకీయ,సామాజిక న్యాయం జరగాలంటే రాజ్యాధికారం సాధించాలి



తుర్కపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

బీసీలకు రాజకీయ, సామాజిక న్యాయం జరగాలంటే రాజ్యాధికారం సాధించడం ఒక్కటే మార్గమని టిఆర్పి అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల, ఇంద్రనగర్ ,కోనాపురం, ఇబ్రహీంపురం, దత్తాయిపల్లి ,వేల్పు పల్లి గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతం చేస్తూ ప్రతి వర్గానికి న్యాయం జరిగే విధంగా టిఆర్పి ముందుకు సాగుతుందని అన్నారు. గంధ మల్ల వంటి గ్రామాల్లో పార్టీకి లభిస్తున్న ఆదరణ రాబోవు రోజుల్లో పెద్ద మార్పుకు సంకేతం అని అన్నారు. రాష్ట్రంలో బీసీలు 81 ఉన్నప్పటికీ రాజకీయంగా వెనక బాటలోనే ఉన్నారని అన్నారు. ఎక్స్పర్ట్ కమిటీ నివేదికలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయని అన్నారు. బీసీలను రాజకీయ శక్తిగా తీర్చిదిద్దే దిశగా టిఆర్పి ముందుకు సాగుతోందని అన్నారు. 2029 ఎన్నికల్లో ఆలేరు గడ్డపై టిఆర్పి జెండా ఎగురవేస్తామని అన్నారు .బీసీలు ఐక్యం కోసం ఆలేరు నుండే జైత్రయాత్రను ప్రారంభిస్తానని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ,బిజెపి మూడు పార్టీలు కలిసి ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. మహిళల రిజర్వేషన్ల విషయంలో బీసీ మహిళలకు అన్యాయం జరుగుతుందని, లక్షలాది బిసి మహిళలు ఉన్నప్పటికీని అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు .బీసీల అభివృద్ధి రాజకీయ సాధికారత టిఆర్పి ద్వారానే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మిరిశెట్టి నరసింహులు ధనావత్ బిక్కు నాయక్, కోడూరి కొమరయ్య, మోత్కుపల్లి రఘు ,గోనె కృష్ణమూర్తి, గుండెబోయిన కృష్ణమూర్తి ,తలారి రాజేష్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్న అడిషనల్ డీజీపీ సుదీర్ బాబు

యాదగిరిగుట్ట ఏప్రిల్ 17, (ప్రభాత వార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం సాయంత్రం అడిషనల్ డీజీపీ సుధీర్ బాబు కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్ల ను దర్శించుకు న్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూలమాల తో స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు కలిసి ఆయనకు ఘనంగా ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేందర్ ఆచార్యులు, శ్రీధరాచార్యులు, వజ్జల లక్ష్మణాచార్యులు, ఆలయ అధికారులు రాజన్ బాబు, సీతారామాచార్యులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మజ్జిగ పంపిణీ



తుర్కపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవా ర్త

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సేవ దృక్పథంతో ఆయన స్ఫూర్తితో ప్రజలకు వేసవికాలంలో దాహార్తిని తీర్చడానికి తుర్కపల్లి మండల కేంద్రంలో జనసేన నాయకులు, అభిమానుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పవన్ కళ్యాణ్ పై అభిమానంతో తమకు ఉన్న స్థాయిలో, ప్రజలకు కొంత సేవచేయలనే ఉద్దేశ్యంతో వేసవి కాలంలో 1300 వందల మందికి మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊట్కూరు సంతోష్ కుమార్ గౌడ్ ,సుంకరి శశిధర్, కందుకూరి వేణు, పవన్ ,శ్రీశైలం, నర్సింలు, పిడుగు శ్రీశైలం ,అన్నోజు రవి ,పెయింటింగ్ షాప్ వినీత్ కుమార్ , వెంకటేష్ ,నితిన్, మనీ, వేణు, సాయి, అజయ్, మధు పాల్గొన్నారు

## ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.



. ఆలేరు, ఏప్రిల్ 17 (ప్రభాత వార్త):

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ముందు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ వి. ఆంజనేయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అలాగే ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు భోజన విరామ సమయంలో నిరసన చేపట్టామని చెప్పారు. ఈ నిరసనలో సంస్థ ప్రిన్సిపాల్ బిజ్జ హరికృష్ణ, సూపరింటెండెంట్ చి. దామోదర్, సీనియర్ అసిస్టెంట్ ఎ. శ్రీనివాసులు, ఏటీవోలు ఆరుట్ల సుకృత్, పుప్పాల రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు, మహేందర్, బి. మంగమ్మ, శ్రీనాథ్, డూప్యూటీ తహసీల్దార్ సురేష్, ఆర్ ఐ భద్రయ్య, దూడల వెంకటేష్, పూల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఘనంగా ఉంజల్ సేవ

యాదగిరిగుట్ట ఏప్రిల్ 17 (ప్రభాతవార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థా నంలో శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి ఉంజల్ సేవ ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహిం చారు. స్వామి వారికి అమ్మవార్లకు పంచసూక్తపూర్వకంగా పూర్వకంగా స్వామి వారికి అభిషేకాన్ని పంచామృ తాలతో నిర్వహించారు. స్వామి అమ్మ వాళ్లకు పట్టు వస్త్రాలను ధరింపజేశారు. స్వామివారికి వివిధ రకాల పుష్ప మాలికల తో శోభాయమా నంగా అలం కారం చేశారు. స్వామి అమ్మవాలను ప్రత్యేక పీఠంపై అతీష్టింపజేసి మంగళ వాయిద్యాలతో భాజా భజంతులతో ఆలయ తిరుమల వీధులలో ఆలయ అర్చకులు చదివి పేద మంత్రాలు సహితంగా సుమారు గంటపాటు ఊరేగింపును నిర్వహించారు. భక్తులకు దర్శన భాగ్యాన్ని ప్రసాదించారు. అనంత రం భక్తులకు తీర్థప్రసా దాలను వినియోగించారు. ఈ ఈ కార్యక్రమంలో ఈవో భవాని శంకర్ డిఇఒ నవీన్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు సురేంద్ర చార్యులు మాధవాచారు ్యలు శ్రీధరా చార్యులు వజ్జల లక్ష్మ ణాచార్యులు అధికారులు సురేందర్ రెడ్డి సీతారా మాచార్యులు అర్జున్ చంద్రమోళి త పాల్గొన్నారు.


**డాక్యుమెంట్లు పోయినవి**

నేను అనగా కె. శ్రీధర రావు తండ్రి కె. గోపాల కృష్ణ మూర్తి R/o ఇంటి నెం. 12112064, ఎస్‌బిహెచ్ కాలనీ, జమై ఉస్మానియా, హైదరాబాద్500044. నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని పి.ఎస్.టి11లో గల సర్వే నెంబర్లు 77/ఇ, 674/అ మరియు 675/ఆలోని ప్లాట్ నెం. 64కు సంబంధించి డాక్యుమెంట్‌నెం. 5947/2008, తేదీ: 06102008 రోజున రిజిస్ట్రేషన్ అయిన ఒరిజినల్ సేల్ డీడ్ పత్రాలను తీసుకుని తేదీ 13042026 సోమవారం గుండ్రాంపల్లి నుండి చిట్యాలకు అవసర నిమిత్తం బస్సులో ప్రయాణిస్తున్న క్రమంలో నాదగ్గర ప్లాస్టిక్ కవర్‌లో ఉన్న ఈప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. ఇట్టి విష యం గమనించి ఎక్కడ వెతికినా పత్రాలు దొరకలేదు. కావున ఒరిజినల్ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినచో దయచేసి పైన పేర్కొన్న చిరునా మాలో లేదా 9133045620 సెల్ నంబరుకు సమాచారం ఇవ్వగలరని మనవి.

# ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**అనంతగిరి ఏప్రిల్ 17 ప్రభాత వార్త:** టీజీఈ జేఏసీ పిలుపుమేరకు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ కు జేఏసీ నాయకులు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు పిఎల్ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ నిర్లక్ష్యయ ధోరణి సరికాదని అన్నారు. ప్రభుత్వ జాప్యం కారణంగా రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగులతో పాటు సర్వీసులో ఉన్న ఉద్యోగులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మానవతా దృక్పథంతో తమ సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ రెండో తేదీన పీఆర్సీ అమలుతోపాటు పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఐదు డీఏలను కూడా విడుదల చేయాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేయాలని, ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేసి తక్షణమే అమల్లోకి తీసుకురావాలన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానం(ఓపీఎస్)ను పునరుద్ధరించాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61



సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసుల ఉద్యోగ నియామక సమస్యను సత్వరం పరిష్కరించాలన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవి, నరేష్, అస్మా, మాధవి, అరుణ, శ్రీనివాస్, వీరబాబు, జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**నడిగూడెం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు గుండు అనంతరాములు జన్మదినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయనను సంఘం నాయకులు శాలువాతో సన్మానించారు. స్వీట్లు పంపిణీ చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో విశ్రాంతి ఉద్యోగుల, ఉపాధ్యాయుల జన్మదినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఎం.డి. ఖలీల్ అహ్మద్, కార్యదర్శి లావూరి బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎం.డి. ఇబ్రహీం, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి. అంజయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు స్థానిక వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు పందిరి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## తాలు తేమశాతం లేకుండా చూసుకోవాలి



**మునగాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** రైతులు ధాన్యంలో తాలు, తేమ శాతం లేకుండా చూసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారంమండల పరిధిలోని బరాకత్ గూడెం గ్రామంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులు తేమశాతం 17 లోపు ఉండేలాగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాల్సిందిగా సూచించారు. వచ్చిన రైతులు నిబంధనల ప్రకారం రిజిస్టర్ నమోదు చేసుకుంటూ, ప్రతిరోజు తప్పనిసరిగా తేమశాతాన్ని పరీక్షిస్తూ, నాణ్య త తేమశాతం కలిగిన రైతుల ధాన్యాన్ని వెంటనే కాంటాలు జరిపి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి రాజు, విస్తరణ అధికారి మహితసెంటర్ గోపి పాల్గొన్నారు.

## చిన్నపిల్లల ఎదుగుదలతో పాటు విద్యా నైపుణ్యాలు నేర్పించాలి

**ుమునగాల ,ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** చిన్నపిల్లల ఎదుగుదల తో పాటు విద్యా నైపుణ్యాలు నేర్పించేలా అంగన్వాడీలు కృషి చేస్తున్నాయని జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు పేర్కొన్నారు. నరసింహుల గూడెం గ్రామంలో అంగనవాడి కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వం నుండి అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు బాలింతలకు అందించే పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. పిల్లల ఎదుగుదల , మానసిక అభివృద్ధికి ప్రాముఖ్యత తో పాటు విద్య నైపుణ్యాలు కథలు చెప్పడం పూర్వ ప్రాథమిక విద్య యొక్క అవశ్యకతను తెలిపారు. తల్లిదండ్రులకు అవగాహన పిల్లల సంరక్షణ ఆరోగ్యం వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సటేన్షన్ అధికారి జి స్వర్ణలత అంగన్వాడీ టీచర్లు సృజనారాణి కరుణ జయమ్మ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మామిడాల అరవింద్ విద్యార్థుల తల్లిదండ్రులు బాలింతలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పాఠశాల వజ్రోత్సవాలు

**నడిగూడెం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



: మండలంలోని రత్నవరం గ్రామంలో ప్రాథమిక పాఠశాల వజ్రోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలను 1952లో స్థాపించారు. కోళ్లపూడి దేవదానం, కృపామని, మరో ముగ్గురు ఉపాధ్యాయులతో పాఠశాలను కొన్ని సంవత్సరాల పాటు నడిపించారు. ఎంతోమంది విద్యార్థులు చదువుకొని ఉన్నతులుగా ఎదిగిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఎంతోమందికి పాఠశాల మంచి భవిష్యత్తును ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పుల్లయ్య, ఉపాధ్యాయులు కరుణ, నందిగామ రామారావు, త్రివేణి కనకం, స్వాతి పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



**చిలుకూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని చిలుకూరు మండల ఉపాధ్యాయుల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కి వినతి పత్రాన్ని అందించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెండింగులో ఉన్న 51 ఫిట్మెంట్తో పి అర్ సి ని జూన్ రెండులోగా ప్రకటించి అమలు చేయాలన్నారు, పెండింగు బిల్లులను ఒకేసారిగా మొత్తంగా చెల్లించాలని పెన్షన్ పునరుద్ధరణ ఈ హెచ్ ఎస్ విధివిధానాలను రూపొందించి నాలుగు డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా స్పందించాలన్నారు, సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతస్థాయిలో ఉంటుందన్నారు, ఉద్యోగుల హక్కుల సాధనకై నల్ల బ్యాడ్జిలు ధరించి ఎంపీడీవో సిబ్బంది మద్దతు తెలిపారు.




## ఉద్యోగులు, ఉపాధ్యాయుల నిరసన



**నడిగూడెం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త** :సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు శుక్రవారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను తాసిల్దార్ సూరయ్యకు అందజేశారు. జూన్ 2 వరకు పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను రెండు విడతల్లో చెల్లించాలని, మే ఒకటి నుండి హెల్త్ కార్డులు అమలు చేయాలని, సిపిఎస్ రద్దుచేసి 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ విధానము అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. మండలంలోని రత్నవరం ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పిఆర్సి నివేదికను 51 శాతం ఫిట్మెంట్తో వెంటనే అమలు చేయాలన్నారు. పెండింగు లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు బంధం వెంకటేశ్వర్లు, వెంకటాచారి, పుల్లయ్య, నరేందర్, నారాయణ రావు, కరుణాకర్, శారద, రజని, కృష్ణ వేణి, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి



**మునగాల ,ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర శాఖ, జిల్లా శాఖ పిలుపుమేరకు మునగాల తాసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ సమస్యల సాధన కొరకై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 51 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి ని జూన్ రెండులోగా ప్రకటించి అమలుపరచడం, పెండింగ్ బిల్లులను ఒకేసారి మొత్తంగా చెల్లించడం, కొత్త ఈ హెచ్ ఎస్ విధివిధానాలను వెంటనే రూపొందించి అమలు పరచాలన్నారు .పాత పెన్షన్ పునరుద్దించడం లాంటి నాలుగు డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించడం, ప్రభుత్వం కాలయాపన చేసి నిర్లక్ష్యం వహిస్తే తదుపరి కార్యాచరణ రాష్ట్రవ్యాప్తంగాఉధృతస్థాయిలో ఉంటుందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మార్వో సరిత జాయింట్ ఆక్షన్ కమిటీ తరఫున వినతిపత్రం అందజేశారు.. ఈ కార్యక్రమం లో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ

**నడిగూడెం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త** : నడిగూడెంలో పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, అమ్మకాలను పరిశీలించారు. అందుకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. డీలర్లకు పలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ప్రభుత్వము మద్దతు ధర కల్పించినందున ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ పొందే అవకాశం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మల్సూర్, ఏ ఈ ఓ లు ఉపేందర్, రేణుక పాల్గొన్నారు.

## రంగుండ్ల తండా లో తీరిన నీటి కష్టాలు

**తిరుమలగిరి సాగర్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

:మండల పరిధిలోని రంగుండ్ల గ్రామంలో నెలకొన్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ ఆంగోతు గోపాల్ నాయక్ చోరవతో పదో వార్డులో దశల వారీగా నీటి సరఫరాను పునరుద్ధరించారు. గత కొంతకాలంగా పదో వార్డులో ఎదురవుతున్న నీటి సమస్య ను ప్రజలు వార్డు సభ్యుడు ధరావత్ కిషన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా అతని విన్నపంపై తక్షణమే స్పందించిన సర్పంచ్ గోపాల్ నాయక్, అవసరమైన చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించారు. వార్డులోని ప్రతి ఇంటికీ నీరు అందేలా ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేశారు. ప్రజల కనీస అవసరాలను



తీర్చడమే మా ప్రథమ ప్రాధాన్యత. అని రంగుండ్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం. అన్నారు నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు గాను పదో వార్డు ప్రజలు సర్పంచ్ మరియు వార్డు మెంబెర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## నాగార్జున సాగర్ వార్త

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ గోపాల్ నాయక్

**తిరుమలగిరి సాగర్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త**



: మండలం లోని రంగుండ్ల తండాలో గ్రామ సర్పంచ్ ఆంగోత్ గోపాల్ నాయక్ చలివేంద్రాన్నితన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దాహార్తిని తీర్చే చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టం అన్నారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే లక్ష ్యంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీ బంగారి మనీయా నాయక్ మాజీ సర్పంచ్ ఆంగోత్ నీలావతి కోటియా నాయక్ వార్డు సభ్యులు అంగోతు లక్షి ్మ శీను నాయక్ అంగోతు సర్దార్ నాయక్ అంగోతు దీప నాయక్ గ్రామ పెద్దలు, గ్రామ స్థానికులు మరియు గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు

## వీఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలి



**గుర్రంపోడు ,ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

: విఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలని వీఆర్ఎల వారసులు శుక్రవారము మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎన్.కరుణశ్రీకి వినతి పత్రం అవదజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఎలకు పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది. ఆ హామీలను అమలు చేయాలని వీఆర్ఎలు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె పోరాటం ఫలితంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ రెవెన్యూ అధికారుల సమక్షంలో వీఆర్ఏ జెఏసి నాయకులతో చర్చలు జరిపి జీఓ నెం. 81, 85లను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది వీఆర్ఏ డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్స్, ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్స్, పదవ తరగతి లోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్, రెవెన్యూ శాఖతో పాటు, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యా, వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 18,758 మంది వీఆర్ఎలకు ప్రభుత్వం పోస్టింగ్లు ఇచ్చింది. మిగతా 3,797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 2 సంవత్సరాలలుగా ప్రభుత్వం కాలయాపన చేసింది. జీఓ నెం. 81, 85 ప్రకారం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో 2 సంలుగా ఎదురు చూస్తున్నాము. జీఓలు ఇచ్చిన తర్వాత ఉద్యోగం రాకపోతుందా అని కొందరు, తండ్రిఉద్యోగం కోసం అన్నదమ్ములకు ఉన్న అర ఎకరం, ఎకరం భూమిని రాసి ఇచ్చారు. అప్పులు చేసి తమ సోదరులకు లక్షల రూపాయలు వాటా క్రింద ఇచ్చారు. ఉద్యోగం రాక చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా, మానసికంగా వీఆర్ఏ కుటుంబాలుతీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. కొందరు మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 340 మందికి పైగా విఆర్ఎలు మరణించారు. ఇంకా అనేకమంది విఆర్ఎలు అనారోగ్యాలకు గురవుతున్నారు. పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులను, ఎంఎల్ఎ, ఎంఎల్సీలను, రెవెన్యూ అధికారులను కలిసి దండం పెట్టి మా సమస్యలు విన్నవించినా, పలు రూపాల్లో నిరసనలు తెలిపినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన కనిపించలేదు. ఈ కార్యక్రమంలో వీఆర్ఎల వారసులు గోగు ఆంజనేయులు, తూటిపల్లి అయోధ్య, తూటిపలల్లి కృష్ణ, గుండెబోయిన రాంభిక్షం, మేడివెంకన్న, గోదుగు పిచ్చమ్మ, సంకటి పవన్ ఉన్నారు

## ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**గుర్రంపోడు, ఏప్రిల్ 17,ప్రభాత వార్త**



: ఉద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిరక్ష ్య వైఖరికి నిరసనగా టి జి ఈ జేఏసీ ఆధ్వర్యంలో గుర్రంపోడు మండలలం లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉద్యోగులు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసి అనంతరం ఎంపీడీవో, తహసిల్దార్ లకు మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌస్ మొయినుద్దీన్, కోదాటి మధుసూదన్, భూతం సైదులు, వద్దిరెడ్డి మధుసూదన్ రెడ్డి మరియు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**పెద్దవూర ఏప్రిల్ 17 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై ప్రసాద్ అన్నారు పెద్దవూర మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సై ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల గురించి మండలంలోని గ్రామా సర్పంచ్లకు, పంచాయతీ కార్యదర్శులకు, మండల ప్రజలకు ఎంపీడీఓ, ఉమాదేవి, పి హెచ్ సి డాక్టర్ రతన్ స్టెఫీ సమక్షంలో రోడ్డు ప్రమాదాల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తర్వాత గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. అంతేకాకుండా పి హెచ్ సి డాక్టర్ రోడ్డు ప్రమాదం జరిగిన తర్వాత చేయవలసిన ప్రథమ చికిత్స, తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. గాయపడిన వ్యక్తికి సి పి ఆర్ అవసరం అయినచో ఏ విధంగా చేయాలి అని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది జయ కుమారి శ్రీను వెంకటమ్మ విజయలక్షి ్మ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**గుర్రంపోడు,ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మొసంగి సర్పంచ్ పిల్లి ఉమారాణి అభినయ్ యాదవ్ అన్నారు. శుక్రవారం కామినేని హాస్పిటల్, నార్కట్ పల్లి వారి ఆధ్వర్యంలో గ్రామంలో సర్పంచ్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కంటి, గుండె కిడ్నీ గ్యాస్ చర్మ సంబంధిత వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందజేశారు. వైద్యం అవసరమైన వారిని శనివారం ఉచిత బస్సు ఏర్పాటు చేసి తీసుకెళ్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బిజెపి ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మ దహనం.

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 17**

హైదరాబాద్ ప్రధాన రహదారిపై బిజెపి ఎంపీ తేజస్వి సూర్య లోక్ సభలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు.లోక్ సభలో తెలంగాణరాష్ట్ర ఏర్పాటును భారత్పాక్ విభజనతో పోలుస్తూ బిజెపి ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర దుమారం లేపాయి. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడిన ఆయనపై నిరసనలు వెల్లువెత్తాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ తో పోల్చడం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఉనికిని, అమరవీరుల త్యాగాలను అవమానించారని,వేలమంది బలిదానాలతో సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అగౌరవపరిచేలా మాట్లాడటం తేజస్వి సూర్య అజ్ఞానానికి నిదర్శనమని నందికొండ బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఆయన వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ కౌన్సిలర్ హీరేకర్ రమేష్ జి, నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముఖ్య సలహాదారుడు ఆదాసు విక్రం,1వ వార్డు ఇంచార్జ్ పమ్మి జనార్దన్ రెడ్డి, 2 వ వార్డు ఇంచార్జ్ మహమ్మద్ గని, 4వ వార్డు ఇంచార్జ్ విజయ్,6 వా వార్డ్ ఇంచార్జ్ చంద్రమోళి నాయక్, 10 వ వార్డ్ ఇంచార్జ్ కోడా విజయ్, అర్జున్ నాయక్, లక్ష ్మణ్ నాయక్, శేఖరా చారి, మన్సూర్, రవి, నజీర్, భూయాకర్ శివ, తదితరులు పాల్గొన్నారు






# నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

**చండూరు,ఏప్రిల్17,ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైనారు. నాలుగు ప్రధాన డిమాండ్లపై మధ్యాహ్న భోజన విరామ సమయంలో చండూరు డివిజన్ పరిధిలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజన్ కార్యాలయం వద్ద నినాదాలతో నిరసన తెలియజేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ తరఫున ఆర్డీవో వందనపు శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఆర్డీవోఎండివో కార్యాలయాల వద్ద నినాదాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన డిమాండ్లైన ఉద్యోగులకు 20,23 నుండి అమల్లోకి రావాల్సిన రెండవ పిఆర్సి వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న సుమారు 13 వేల కోట్ల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత చాలా కాలం నుండి ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న హెల్త్ కార్డులను వెంటనే అమలుపరచాలని, కొత్త పెన్షన్ విధానంను రద్దుచేసి, పాత పెన్షన్ విధానంను యధావిధిగా పునరుద్ధరించాలని వారు తెలిపారు. ఈ నాలుగు ప్రధాన డిమాండ్లతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా మిగిలిఉన్న 64 అంశాలను వెంటనే అమలుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయ్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు చండూరు యూనిట్ బి. లింగయ్య, కార్యదర్శి నిఖిల్, ట్రెజరర్ శ్రీకాంత్, ఎంపీడీవోల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, మండల రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్‌కు సంబంధించి రమాకాంత్‌శర్మ, రిటైర్డ్ ఉద్యోగులసంఘం మండల అధ్యక్షులు గోన సత్యనారాయణరావు, కార్యదర్శి రాజలింగం, కోశాధికారి పోలా జగతయ్య, పంచాయతీసంఘం మండల అధ్యక్షుడు ఏ. కోటి, కార్యదర్శి పి. ప్రభువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షులు గంట శ్రీరాములు, కార్యదర్శి సాయిరాం, టిఎఈవో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి నాగార్జున, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీను కుమార్, మన్యం వెంకన్న రమ్యశ్రీ, మెడికల్ డిపార్ట్మెంట్ నుండి ఎం. పద్మ, రజిని, తెలంగాణ పంచాయతీరాజ్ వి. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

**చింతపల్లి,ఏప్రిల్17,ప్రభాతవార్త:**



గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్నే తీసుకోవాలని ఘడియ గౌరారం గ్రామ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్‌రావు సూచించారు. శుక్రవారం ఘడియ గౌరారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్‌తీదేడు సెక్టర్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ పోషణ పక్వడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు అన్న ప్రాసన నిర్వహించారు. ఆమె పోషణమాసం ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణీలు, బాలింతలు, 3నుంచి 6ఏండ్లలోపు చిన్నారులు తప్పక పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పోషణమాసం ప్రాముఖ్యతను తెలియజేస్తూ కూరగాయాలు, వండ్ల, పప్పుదాన్యాలు, గుడ్లు వంటి వాటితో చేసిన అలంకరణలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అదిరాల కృష్ణయ్య, అంగన్వాడీ సూపర్వైజర్ ప్రసన్న లక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ వీణ, లక్ష్మి, వెంకటమ్మ, సెక్టార్ టీచర్స్, ఆశ వర్కర్లు, గర్భిణీలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడేళ్ల బాలికను బాతుల కాపరిగా మార్చిన యాజమానిపై కేసు నమోదు

## చిత్రహింసలు పెట్టారంటూ చిన్నారి రోదన

**అనంతగిరి ఏప్రిల్ 17 ప్రభాత వార్త :**



ఏడేళ్ల బాలికను బాతుల కాపరిగా మార్చి ఇంట్లో పనులు చేయిస్తూ చిత్రహింసలు పెడుతున్న యాజమానిపై పోలీసులు కేసు నమోదు చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. అ ఏఎస్ఐ లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పాలవరం గ్రామ శివారులో గల చెరువు వద్ద సుబ్బులు (7) అనే బాలికను కోదాడకు చెందిన పాలకుర్తి శ్రీకాంత్ వద్ద గత నాలుగు సంవత్సరాల క్రితం తన తల్లిదండ్రులు వదిలేసి వెళ్లారు. కాగా సదురు యాజమాని బాలికను బానిసగా మార్చి ఇంట్లో పనులు చేయిస్తూ బాతుల కాపరిగా ఉంచాడు. చెప్పిన మాట వినకపోతే నరకం చూపించేవాడు. నిత్యం ఎండలో ఒంటరిగా చెరువు గట్టు పొలాల్లో ఆకలి బాధలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలికను గమనించిన స్థానిక యువకులు చైల్డ్ డెవలప్మెంట్ 1098 కు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న చైల్డ్ డెవలప్మెంట్ అధికారులు బాలికను స్థానిక పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. ఈమేరకు చైల్డ్ ఆఫీసర్ నిమ్మగడ్డ శేషారత్నం, కోదాడ సహాయక కార్మిక అధికారి పిర్యాదు చేయడంతో జరిగిన ఘటనపై బాలికను విచారించగా ఇంట్లో వెట్టి చాకిరి చేయిస్తూ బాతుల వద్ద కాపలాగా ఉంచి, పనిచేయకపోతే విచక్షణ రహితంగా కొడుతూ చిత్ర హింసలు పెడుతున్నాడని బాలికరోదిస్తూ తెలిపిందన్నారు. ఈమేరకు యజమాని పాలకుర్తి శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ లింగారెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా ఆడుకోవాల్సిన సమయంలో యాజమాని రాక్షసంగా హింసించడం పట్ల సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రజలు మండిపడుతున్నారు. చిన్నారిని చిత్రహింసలకు గురిచేస్తున్న యజమాని శ్రీకాంత్ పై కఠినమైన చర్యలు తీసుకోని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు చొరవ చూపి బాలికకు కొత్త జీవితాన్ని అందించాలని కోరుతున్నారు.



# సీపీఆర్‌పై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలి....



**చింతపల్లి,ఏప్రిల్17,ప్రభాతవార్త:**

అకస్మాత్తుగా గుండెలో నొప్పిలా వచ్చి పడిపోయే వారికి చేపట్టే కార్డియో పల్మనరి రిసస్సియేషన్ (సీపీఆర్)పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామూర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అరైవ్ అలైవ్ కార్యక్రంలో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గ్రామస్థులకు, యువకులకు, సీపీఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన వ్యక్తికి తక్షణమే ప్రథమ చికిత్స అందించడంవల్ల ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలితే వెంటనే 108అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి వాహనంవచ్చే వరకు సీపీఆర్ చేస్తే నిండు జీవితాన్నికాపాడిన వారమవుతామన్నారు. ఇటీవల సమాజంలో గుండెపోటు మరణాలు ఎక్కువయ్యాయని అన్నారు. అవి వయసుతో నిమిత్తంలేకుండా వస్తున్నాయన్నారు. చాలావరకు శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడుల కారణంగా గుండెపోటు బాధితులు పెరుగుతున్నారన్నారు. ఆస్పత్రికి వచ్చిన వారు కావచ్చు, బయటఎక్కడైనా కావచ్చు గుండెపోటుతో అపస్మారక స్థితికివచ్చిన వారికి సీపీఆర్ చేసి మెడికల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. సీపీఆర్ చేసే విధానంపై ఎస్ఐ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఈఎంటి రవి నాయక్, పైలట్ సైదులు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఆర్‌పై చండూరులో అవగాహన



**చండూరు, ఏప్రిల్17,ప్రభాతవార్త:**

చండూరులో రోడ్ సేఫ్టీలో భాగంగా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే క్షతగాత్రులకు ప్రథమ చికిత్స, సిపిఆర్‌పై స్థానిక ప్రజలకు వైద్యాధికారి మాస రాజు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడినవారిపట్ల అందుబాటులో ఉన్న వ్యక్తులు వెంటనే స్పందించాలని అన్నారు. వారికి సిపిఆర్ ఎలా చేయాలి, 108 వాహనం వచ్చేంతవరకు చేయవలసిన ప్రథమ చికిత్స గురించి చండూరు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మాస రాజు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చండూరు ఎస్ఐ శివ కుమార్, 108 సిబ్బంది పాల్గొన్నారు.

# కోఆప్షన్ సభ్యులనుసన్మానించిన మైనార్టీ యువత

**చండూరు,ఏప్రిల్17,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన ఖలీల్, సలీమాషరీఫ్ లను చండూరు పట్టణ మైనార్టీ యువత శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మొలిసబ్ ముజాహిద్, ఖమ్మృద్దిన్, హైమద్, లతీఫ్, గౌస్, సాధక్, జమీల్, జబ్బర్, మజీద్, ఇసూఫ్, వహీద్, నజీర్, వాజిద్, సత్తార్, న్యాజు ఉద్దీన్, మైనార్టీ యూత్ సాజిద్‌బాబా, ఇమ్రాన్, చాంద్, ఆదిల్, ఫిరోజ్, గౌస్, జాఫర్, అలిమ్, ఆరిఫ్, ఇస్మాంఇల్, అబ్దుల్, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి,మరొకరికి తీవ్ర గాయాలు

**చింతపల్లి,ఏప్రిల్17,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పోలేపల్లి రానగర్ గేటు సమీపంలో హైదరాబాద్-నాగార్జునసాగర్ రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు లారీని ఢీ కొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామూర్తి తెలిపిన వివరాల ప్రకారం.... మహబూబ్ నగర్ ప్రాంతానికి చెందిన సూర్య గిరిధర్ గౌడ్(28)తన సహచరుడు ఖమ్మం జిల్లాకు చెందిన అవినాష్‌తో కలిసి కారులో వెళ్తుండగా, ఎదురుగా వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని, ఈ ఘటనలో సూర్య గిరిధర్ గౌడ్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో మాల్ పట్టణ కేంద్రంలో ఆసుపత్రికి తరలించారు. మృతుడి అన్న సూర్య అరవింద్ గౌడ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొనిమృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి దర్యాప్తు చేస్తునట్టు ఎస్ఐ రామూర్తి తెలిపారు.

# డిగ్రీ మొదటి విడత అడ్మిషన్లు ప్రారంభం

**నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 17,**

ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు తెలంగాణలో వచ్చే విద్యాసంవత్సరం (2026–27)లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో సీట్ల భర్తీ చేసేందుకు ఏప్రిల్ 15నుంచి డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ బెల్లి యాదయ్య తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ కేంద్ర సేవలను వినియోగించుకోవాలని సూచించారు. నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అధ్యాపకులతో కలిసి ఆయన అడ్మిషన్ల ప్రచార కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చిన్నచిన్న ఉపాధి అవకాశాలకు ఆకర్షితులై ఇంటర్మీడియట్ దగ్గరే చదువును ఆపేస్తున్నారని పేర్కొన్నారు. డిగ్రీ మూడు సంవత్సరాలు కష్టపడి క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు, ఉన్నత హోదాల్లో స్థిరపడే అవకాశాలు ఉంటాయని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్‌లో బి.ఏ, బి.కాం, బి.ఎస్‌సీ కోర్సులు సమర్థవంతంగా నడుస్తున్నాయని, డిగ్రీ కోసం పెద్ద పట్టణాలు, నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖ



అభివృద్ధి లక్ష్యంగా కళాశాల పనిచేస్తోందని, నకిరేకల్ పరిసర ప్రాంతాల విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని కోరారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, డా. శ్రీనివాసాచారి, శ్రీనివాస్, హరిత, మధుసూదన్ రెడ్డి, డా. శంకర్, శివశంకర్, నర్సింహాచారి, కార్యాలయ సిబ్బంది వెంకన్న, సుదర్శన్, కార్తీక్ పాల్గొన్నారు.




# అటవీ జీవుల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



**నకిరేకల్, ప్రభాత వార్త .ఏప్రిల్ 17,**

అటవీ జీవుల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా అటవీశాఖ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ పెట్ల రాజశేఖర్, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ ......... ఆదేశాల మేరకు శుక్రవారం నకిరేకల్ సెక్షన్ పరిధిలోని నకిరేకల్ మండలంలోని తాటికల్ బైపాస్ వద్ద, శాలిగౌరారం మండలంలోని ఊట్కూరు, మాదారం గ్రామాల్లో శుక్రవారం అటవీశాఖ సిబ్బంది పర్యటిస్తూ జీవుల సంరక్షణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పక్షులను, జంతువులను హింసించడం అటవీ చట్టాల ప్రకారం నేరమని, అటవీ జీవులను పట్టడం, వేటాడడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపించే అవకాశముందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ, నల్లగొండ రేంజ్ ఆఫీసర్లు గౌతం, వీరేంద్రబాబు, డివిజన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవీందర్, నకిరేకల్, చిట్యాల, మునుగోడు సెక్షన్ ఆఫీసర్లు అశోక్ రెడ్డి, మల్లేష్, నల్లగొండ డివిజన్ టెక్నికల్ అసిస్టెంట్ గిరిబాబు అటవీ శాఖ టెక్నికల్ ఆఫీసర్ గోపిశెట్టి గిరిబాబు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దాకా పోరాడుతాం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 17**

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించకుండా బడుగు బలహీన వర్గాల మహనీయులను యూనివర్సిటీ విసి అవమానించడాన్ని యావత్ విద్యార్థి లోకం తీవ్రంగా ఖండిస్తూ, అదేవిధంగా యూనివర్సిటీ హాస్టల్స్ లో గత మూడు నెలలుగా కొనసాగుతున్న నీటి కొరతను తీర్చాలని, మెస్ బిల్లులు సమయానికి చెల్లించకపోవటం వలన విద్యార్థులకు సరుకులు సరైన సమయానికి అందక ఇబ్బందులు పడుతున్నారని,ఇంకా అనేకమైన సమస్యల పైన యూనివర్సిటీ అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికీ, యూనివర్సిటీ యాజమాన్యం స్పందించకపోవడం పట్ల తీవ్ర అసహనంతో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘాలు స్వేరోస్ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ ఎస్ యు,పి డి ఎస్ యు,ఎం ఎస్ ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ , ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ అన్ని కళాశాలలకు బందు కు పిలుపునిచ్చారు . బందులో భాగంగా విద్యార్థులు మరియు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని విజయవంతంగా బందును నిర్వహించారు. విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ, యూనివర్సిటీలో మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించుట గురించి మరియు యూనివర్సిటీ సమస్యల పైన తక్షణమే యూనివర్సిటీ యాజమాన్యం స్పందించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన యూనివర్సిటీ యాజమాన్యానికి విద్యార్థులకు మరియు విద్యార్థి సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ..ఈ కార్యక్రమంలో స్వేరోస్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుముల సురేష్ స్వేరో, యూనివర్సిటీ ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షులు మాచర్ల సుధీర్ మాదిగ, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు క్రరెమ్ రవి, పిడి ఎస్ యు అధ్యక్షులు హర్ష, అఖిల్, శరత్ ,భార్గవ్, సిద్దు,చందు మురళి, జీవన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా మహా చండి హోమం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 17**



నార్కట్ పల్లి మండల కేంద్రంలోని స్ఫూర్తి కాలేజీ సమీపంలో గురిజ అశోక్ స్వామి నిర్మాణం చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ,కాళీమాత ఆలయంలో అమావాస్య సందర్భంగా మహా చండి హోమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గణపతి పూజ, పుణ్యాహ వాచనం, నవగ్రహ మండపం, అమ్మవారికి అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, మహాచండి హోమం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో ఆలయ వ్యవస్థాపకులు గురిజ అశోక్ స్వామి, అలయ అర్చకులు ఉత్తర పల్లి నరసింహచార్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణపై బీజేపీ విషం కక్కుతోంది ప్రభుత్వ విప్,

**నకిరేకల్, ప్రభాతవార్త. ఏప్రిల్ 17,**



బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య లోక్‌సభలో తెలంగాణపై కాలకూట విషాన్ని చిమ్మారని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) మీడియా కేంద్రం వద్ద శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయమై బీజేపీకి ఎప్పటినుంచో వ్యతిరేక ధోరణి ఉందని ఆయన ఆరోపించారు. 2014 నుంచి 2023 వరకు పలు సందర్భాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ ఏర్పాటుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని గుర్తుచేశారు. తల్లిని చంపి బిడ్డను బతికించారు అంటూ తెలంగాణ ఏర్పాటును అవమానించేలా మాట్లాడారని అన్నారు. లోక్‌సభలో తేజస్వీ సూర్య తెలంగాణను అవహేళన చేస్తున్నప్పుడు బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బీజేపీకి ఇష్టం లేదని విమర్శించారు. అలాగే కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలంగాణ వ్యతిరేకి అని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా తప్పించుకున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు ఓట్లు వేసి ఎనిమిది మందిని గెలిపిస్తే, వారు రాష్ట్రాన్ని అవమానిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమాలు, అమరుల త్యాగాలను అవమానిస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. తెలంగాణను అవమానిస్తున్న బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆ రోజుల్లో లోక్‌సభలో సుష్మా స్వరాజ్ చేసిన ప్రసంగాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

# తేజస్వి సూర్య సభ్యత్వాన్ని రద్దు చేయాలి



**చిట్యాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎంపీ తేజస్వీ సూర్యా దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు మాట్లాడుతూ పార్లమెంటులో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఎంపీ తేజస్వీ సూర్యా చేసిన వ్యాఖ్యలు అనుచితమని విమర్శించారు. వెంటనే ఆయన పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి రమేష్, గుండెబోయిన సైదులు, బొబ్బలి రాంరెడ్డి, దేశపాక రాజేష్, సిలివేరు శేఖర్, బూరుగు కృష్ణయ్య, దాసరి నర్సింహ్మా, రుద్రారపు లింగస్వామి, జంపాల వెంకన్న, కోనేటి క్రిష్ణ, సంత్ సింగ్, కౌన్సిలర్లు బొబ్బల సందీప రామ్ రెడ్డి, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, గాలి యాదమ్మ లింగయ్య, పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



**చిట్యాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో వివిధ శాఖల ఉద్యోగులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. తమ సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వాటిని పరిష్కరించి ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. తహసీల్దార్ ఎం. విజయ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షులు ఏశమల్ల నాగయ్య, కంచర్లకుంట్ల సుధాకర్ రెడ్డి, రెవెన్యూ, పంచాయతీ ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు విజయ, మనోహర్, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు ఏళ్ల అనంతరెడ్డి, బాణాల శ్రీనయ్య, బాదం బిక్షపతి, నర్రా సరళ, దంతూరి సైదులు, రంగా రామలింగయ్య, మిద్దెల శ్రీధర్, జానకి, లచ్చిరెడ్డి, చంద్రశేఖర్, యశోద, జ్యోతి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 17**



నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా జన్మదినం సందర్భంగా, శుక్రవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి, భారత్ రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకుడు తన్నీరు హరీష్ రావు నివాసంలో ముఖ్య నాయకులు కలుసుకొని ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గణేష్ గుప్తాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్డీవో కార్యాలయం వద్ద తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ నిరసన

**దేవరకొండ, ఏప్రిల్ 17,ప్రభాత వార్త**

: తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆదేశాల మేరకు దేవరకొండ డివిజన్ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయం ముందు ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తమ సమస్యలను తెలియజేస్తూ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు వినతి పత్రం సమర్పించారు.భోజన విరామ సమయంలో జరిగిన ఈ కార్యక్రమానికి దేవరకొండ యూనిట్ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షురాలు డి.రుణాదేవి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను నెరవేర్చాలని నినాదాలు చేశారు.పే రివిజన్ కమిషన్‌ను వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. అలాగే మిగిలిన 62 డిమాండ్లను కూడా త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు, సెక్రటరీ జంగయ్య, ట్రెజరర్ నాగరాజు పాల్గొన్నారు. అదనంగా నాలుగో తరగతి సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది,ఇతర కార్యాలయాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**నల్లగొండ ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టీజీఈ జేఏసీ తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యయుల, కార్మిక మరియు పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టారు ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు భారీసంఖ్యలో పాల్గొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఉపాధ్యాయ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని, తెలంగాణ రాష్ట్రంలోని 15.25 లక్షల ఉద్యోగుల యొక్క 206 సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న (4) ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దశల వారి పోరాటంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ ద్వారా వినతి పత్రాలు అందచేయడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా చైర్మెన్ నాగిళ్ల మురళి, కన్వీనర్ బి యాదయ్య,స్టేట్ సెక్రటరీ సుంకరి భిక్షం గౌడ్, జాయింట్ సెక్రటరీ అంజిరెడ్డి,రాజశేఖర్, వెంకట్ రెడ్డి మాట్లాడుతూఈనాటికి ఉద్యోగ విరమణ చేసిన 206 ఉద్యోగ ఉపాధ్యాయుల్లో తమ బెనిఫిట్స్ అందక మరణించారని ఇది ఉద్యోగులకు ఎంతో మనోవేదన కలుగజేస్తుందని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రధానమైన ఈ 4 డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2 వ పిఆర్సి కమిటీ ఏర్పాటు చేసి దాదాపుగా 30 నెలలు పూర్తి అయిన నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు 51 ఫిట్మెంటుతో తెలంగాణ లో 2వ పి.ఆర్.సి ని అమలు చేయాలని, పి.ఆర్.సి కాలాన్ని ఎట్టి పరిస్థితుల్లో పొడిగించొద్దని పిఆర్సి. నివేదికను వెంటనే తెప్పించి, జూన్ 2 లోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు నెలకు 700 కోట్లు విడుదల చేసినప్పటికీ, రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండటంతో బకాయిలు భారీగా పేరుకుపోతున్నాయి. కావున ఏక మొత్తంగా పెండింగ్ లో ఉన్న రూ.13000 కోట్లను వెంటనే ఏక మొత్తంగా విడుదల చేయాలి.ఉద్యోగుల ఆరోగ్య కార్డులపై మంత్రివర్గ ఉప కమిటీ ఇప్పటికీ నిర్ణయం తీసుకొన్నప్పటికి దీన్నీ వెంటనే అమలు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పలుమార్లు జరిపిన సమావేశాలలో చెబుతున్నప్పటికీ అమలు కావడంలేదు.దీనివల్ల ఉద్యోగులు పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త ఈ హెచ్ ఎస్ స్కీం విధ విధానాలను వెంటనే రూపొందించి, మే 1వ తేది నుండి ఉద్యోగులు మరియు పెన్షనర్లకు వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జె. శేఖర్ రెడ్డి, యాకుబ్ నాయక్, కాలం నారాయణరెడ్డి, నర్రా శేఖర్ రెడ్డి, చేపూరి నరసింహ చారి, నిమ్మనగోటి జనార్ధన్, మేకల జాన్ రెడ్డి, యడ్ల సైదులు, తరాల పరమేష్, ఎస్ ఆంజనేయులు, గేర నరసింహ, నలపరాజు వెంకన్న, సిహెచ్ లింగయ్య, కే మనోజ్ ప్రదీప్, ఏ లక్ష్మయ్య, వంగూరు విజయ కృష్ణ, బి సైదులు నాయక్, బి రవి నాయక్, డి ఐ రాజు, రణదీవే, వి. భాస్కర్, సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మహమ్మద్ హనీఫ్, లక్షి త్రి, సుమలత, సునీత, మురలయ్య, కె. సైదులు, పి. సైదులు, రవీందర్, భాను ప్రకాష్, ఉదయ్, శ్రీను, యన్. సైదులు, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా " చేస్తే వాహనాలు సీజ్.



**దేవరకొండ, ఏప్రిల్ 17,ప్రభాత వార్త**

: అక్రమంగా ఇసుక తవ్వకం, రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపనున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలించినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం దేవరకొండ మండలంలోని తాటికోల్ గ్రామంలో ట్రాక్టర్ యజమానులు, గ్రామ పెద్దలతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించిన సీఐ, ఇసుక అక్రమ రవాణాపై గట్టి హెచ్చరికలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాటికోల్ వాగు నుండి ఇసుక తరలించడానికి ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. అనుమతి లేని ప్రాంతాల నుంచి ఇసుకను తరలిస్తూ పట్టుబడితే వాహనాలను తక్షణమే సీజ్ చేసి, యజమానులపై కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ సంపదను కొల్లగొట్టే ప్రయత్నాలను ఏమాత్రం సహించబోమని గట్టిగా తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు ఇవ్వడం నేరమని, ప్రమాదాలు జరిగినప్పుడు పిల్లలతో పాటు తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రజలంతా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, లైసెన్స్ ఉన్నవారే వాహనాలు నడపాలని సూచించారు.ఈ సమావేశంలో తాటికోల్ గ్రామ పెద్దలు, యువకులు, ట్రాక్టర్ యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చట్టానికి లోబడి నడుచుకుంటూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సీఐ వారికి దిశానిర్దేశం చేశారు.

## దేవరకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రజల అవస్థలపై గళమెత్తిన ఓయూ వినోద్ నాయక్.

**దేవరకొండ, ఏప్రిల్ 17, ప్రభాత వార్త**



: నల్గొండ జిల్లా దేవరకొండ మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జనసేన విద్యార్థి విభాగం ఓయూ అధ్యక్షుడు,రాష్ట్ర అడ్ హాక్ కమిటీ సభ్యుడు వినోద్ నాయక్ (ఓయూ) అధికారులకు వినతి పత్రం సమర్పించారు. నియోజకవర్గ ప్రజల పక్షాన అధికారులను నిలదీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నా కార్యాలయంలో ప్రజలకు కనీస మంచినీటి సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమన్నారు అలాగే కార్యాలయం లోపల ప్రజలు వేచి ఉండాల్సిన చోట ఉద్యోగులు త (బైక్లను) పార్క్ చేయడం వల్ల సామాన్య ప్రజలు, వృద్ధులు ఎండలో బయట నిలబడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆఫీస్ లోపల ఉద్యోగుల బైక్ పార్కింగ్‌ను తక్షణమే నిలిపివేసి,ఆ స్థలాన్ని ప్రజలకు కేటాయించాలని,వాహనాలను బయట పార్కింగ్ చేయాలనీ,పెరుగుతున్న ఎండ దృష్ట్యా కార్యాలయంలో వాటర్ కూలర్లు ఏర్పాటు చేయాలని,వెయిటింగ్ హాల్‌లో కనీస వసతులు అయినటువంటి ఫ్యాన్లు, కూలర్లు కార్యాలయం బయట చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.దేవరకొండ నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం అధికారులు వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో జనసేన విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## తెలంగాణ పై విషం చిమ్ముతున్న బీజేపి

**:డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేతేజస్వి సూర్య బొమ్మ దహనం**

**నల్లగొండ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**



నిన్న పార్లమెంట్లో కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ విభజనతో పోల్చాడాని నిరసిస్తూ నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో ఎంపీ దిష్టిబొమ్మ దహనం చేశారు.నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్ వద్ద కాంగ్రెస్ నేతలు నల్ల రిబ్బన్లతో నిరసన చేపట్టి అనంతరం తేజస్వి సూర్య దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ ఆనాడు గిశితి చైర్మన్ సోనియా గాంధీ 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిందని 60 సంవత్సరాల కలను సాకారం చేసి ప్రజాసామ్య పై గౌరవం పెంచిన దేవత అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ నష్టం పోయిన ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఏర్పాటును చేసిన మానవత వాది అని ఆయన కొనియాడారు.నేడు బీజేపీ తెలంగాణ పై విషం చిమ్ముతుందని అనేక మంది బలిదానాలు,పోరాటాలు, త్యాగాలను అవహేళన చేస్తున్న బిజెపి తెలంగాణలో భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గాల పునర్ విభజనపై సీఎం రేవంత్ రెడ్డి లేవనెత్తిన వాటిపై సమాధానాలు చెప్పలేక మోడీ, అమిత్ షా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దక్షి ణ భారతదేశం పై బిజెపి చూపిస్తున్న సవతి తల్లి ప్రేమపై రేవంత్ రెడ్డి లేవనెత్తిన అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని అన్నారు. మహిళా బిల్లు ముసుగులో బిజెపి కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ చర్చను పక్కత్రోవ పట్టిస్తుందన్నారు. తెలంగాణ గడ్డ పై పుట్టిన బీజేపీ నేతలు నోరు మొదపటం లేదని వారు తెలంగాణ ద్రోహులన్నారు. తెలంగాణలో బిజెపి గద్దెలు కూలుతాయని హెచ్చరించారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మోదీ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నేతలు ఎండి ముంతాజ్ అలీ,పేరిక వెంకటేశ్వర్లు,జిల్లాపల్లి పరమేశ్,నోముల జనార్ధన్,కోమటిరెడ్డి అంజి రెడ్డి,చింతమల్ల వెంకటయ్య,వేముల గోపీనాథ్,పగుళ్ళ రాజు,చర్లపల్లి గౌతమ్,మేకల సాగర్ రెడ్డి,అంబల హరీష్,పల్లా రవి తేజ, కాటం వెంకన్న , బోడ అరుణ్,ఇందనూరి శ్రీను,పేరిక అంజయ్య,ఈధ శేఖర్, ఎండీ అజీజ్, ఎండీ ఫిరోజ్,వినీత్, సన్నీ, కౌశిక్,జశ్వంత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు బిజెపి పార్టీ క్షమాపణ చెప్పాలి

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 17, ప్రభాత వార్త:**

..పార్లమెంట్లో ఆంధ్ర తెలంగాణ విభజన ను పాకిస్తాన్ భారత్ దేశ విభజనగా విద్వేషపుర వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంటు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.శుక్రవారం నల్గొండ పట్టణంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. పార్లమెంట్లో డిలిమిటేషన్ మీద చర్చ సందర్భంగా బిజెపి పార్లమెంటు సభ్యులు తేజస్వి సూర్య మాట్లాడుతూ.. ఆంధ్ర తెలంగాణ విభజన పాకిస్తాన్ భారత విభజనగా విద్వేషపూర వ్యాఖ్యలు చేసి తెలంగాణపై బీజేపీ పార్టీ యొక్క అక్కస్సు వెళ్లగక్కారు. బాధ్యతగల పార్లమెంట్ సభ్యులు అయ్యుండి తెలంగాణపై తప్పుడు వ్యాఖ్యలు చేసిన సూర్య వాక్యాలు పార్లమెంట్ రికార్డుల నుండి తొలగించాలి. తెలంగాణ రాష్ట్రం అనేకమంది విద్యార్థి నిరుద్యోగుల ప్రాణ త్యాగంతో ఏర్పాటు కావడం జరిగింది . రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. డిలిమిటేషన్ వల్ల దక్షి ణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది కావున అ ఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేసి దక్షి ణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంలో అధికారంలోకి ఉన్న బిజెపి ప్రభుత్వంపై ఉందని తెలంగాణపై కారు కూతలు కూస్తే ఊరుకునేది లేదని వెంటనే బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, నాగయ్య, శివ, సాయి, మహేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు



## నేటి నుంచి జనగణన తొలి దశ శిక్షణ తరగతులు ప్రారంభం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:జిల్లాలో జనగణన కార్యక్రమానికి సంబంధించిన తొలి దశ శిక్షణ తరగతులు నేటి నుంచి ప్రారంభమవుతాయని అదనపు ప్రధాన జిల్లా జనగణన అధికారి ఏ. భాస్కర్ రావు తెలిపారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లాలో మొత్తం 13 ఛార్జ్ లెవెల్ కేంద్రాల్లో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ నెల 18, 20, 21 తేదీలలో నిర్వహించబడుతున్న ఈ శిక్షణలో భాగంగా ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. జనగణన నిర్వహణలో అనుసరించాల్సిన విధానాలు, బాధ్యతలు, డిజిటల్ సాంకేతిక వినియోగంపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. దేశవ్యాప్తంగా కూడా జనగణనలో భాగంగా డిజిటల్ పద్ధతులు, మొబైల్ యాప్‌ల వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు జనగణనలో ఖచ్చితత్వం, పారదర్శకత సాధించడానికి శిక్షణ అత్యంత కీలకమని అధికారులు భావిస్తున్నారు. శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని భాస్కర్ రావు వెల్లడించారు. శిక్షణకు హాజరయ్యే సిబ్బంది సమయానికి హాజరై, అందిస్తున్న మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు.జిల్లాలో ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగితే జనగణన ప్రక్రియను నిర్దిష్ట సమయానికి పూర్తి చేయడం సులభమవుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.







## నారీ శక్తి వందన్'కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపాలి

**పార్లమెంటు కో కన్వీనర్ పట్నం కపిల్**

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

మహిళా సాధికారతలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'నారీ శక్తి వందన్ అధినియం' చట్టంపై అవగాహన కల్పిస్తూ భారతీయ జనతా యువమోర్చా భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్ ఆధ్వర్యంలో వివిధ కళాశాలలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు,నారీ శక్తి వందన్ అధినియం పార్లమెంట్ కో కన్వీనర్ పట్నం కపిల్ మాట్లాడుతూ, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మకమని, రాజకీయాల్లో మహిళలు నిర్ణయాధికారంలోకి వచ్చినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.మహిళలకు చట్టసభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించాలని ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పానికి ప్రతి ఒక్కరూ మద్దతు



ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు వంగేటి సుచరిత, బండారు స్వర్ణలత పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం,నాయకులు ఇండ్ల సత్యవతి, ఎంజాల మల్లిక, లక్ష్మి ృ, పావని, లత, కట్కొమోజు ఉషాకిరణ్, జెరిపోతుల భరత్, తెల్దురి శివలింగం, ప్రసన్న, నిర్మల పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భువనగిరి పట్టణ పరిధిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అంబులెన్స్ డ్రైవర్లకు,ఆటో డ్రైవర్లకు, పోలీసు అధికారులకు,నేషనల్ హైవే రెస్పాన్స్ టీం సభ్యులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సి పి ఆర్, గోల్డెన్ హౌర్, వీర్ స్కీం, ప్రథమ చికిత్స తదితర అంశాల పైన డిఎంహెచ్ఓ మనోహర్, డాక్టర్ ఆబిద్ అలీ లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, ట్రాఫిక్ డిఎస్పి ప్రభాకర్ రెడ్డి, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు ట్రాఫిక్ సిఐ



మధుబాబు, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ లు హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు.రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు మనకెందుకులే అనుకోకుండా ప్రాణాలు కాపాడడానికి పలు విధాల ప్రయత్నాలు చేయాలని సూచించారు

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్



**,ఆత్మకూరు ఎం ఏప్రిల్ 17 ప్రభాత వార్త**

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేతన్నలకు ఆరోగ్య భద్రత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ బీసు ధనలక్ష్మి ృ చందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎం ఎన్ హెచ్ ఓ మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ సేవలు పరీక్షలు ఉచితంగా పొందాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా టీజీహెచ్ భువనగిరి స్పెషల్ లిస్టు అనుభవమైన వైద్యులచే పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో ఫిజీషియన్, కంటి డాక్టర్లు, ఆర్థోపెటిక్, పరీక్షలు నిర్వహించారు. అనంతరం బ్లడ్ టెస్ట్ లు కూడా పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిఎం ఎన్హెచ్ఓ సుమన్ కళ్యాణ్ ,ఎడిఓ సత్యనారాయణ , పి హెచ్ సి వైద్యాధికారి అమరావతి, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం ట్రాన్కో ఏ, ఈ కి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ ధనలక్ష్మి

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుండి గాంధీ బొమ్మ వరకు డబల్ రోడ్డుకు ఆనుకొని ఉన్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి రోడ్డుకు దూరంగా ఇరువైపుల నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని సర్పంచ్ బీసు ధనలక్ష్మి ృ చందర్ గౌడ్ వినతిపత్రం ట్రాన్స్కో ఏ ఈ కి ప్రవీణ్ కు అందజేశారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇండ్లకు ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని స్తంభాల మధ్య దూరం ఎక్కువ ఉండటం వల్ల వైర్లు మనుషులకు అందేస్తాయిలో ఎక్కువ స్తంభాలు ఉన్నాయని అలాగే శివాలయం ముందు ఉన్న కాలనీలో నూతనంగా నిర్మించిన ఇండ్ల కు విద్యుత్ సరఫరా కల్పించాలని ఆమె పేర్కొన్నారు. వెంటనే నూతన స్తంభాలను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు .ఈ విషయంపై స్పందించిన ఏ ఈ కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి మీటర్లు కూడా ఏర్పాటు చేసుకునే విధంగా చేస్తానని రోడ్డు వెంబడి కొత్త స్తంభాల ఏర్పడే ఖర్చును భరిస్తే సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ ,బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూర్ ఎం రైట్ అప్,నేడు ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 17 ప్రభాతవార్త,**

ఆత్మకూర్ ఎం మండలంలో ఉప్పల్ పహాడ్, పోతిరెడ్డిపల్లి, పల్లెపహాడ్, రేగులకుంట, మోదుగుంట, కాల్వపల్లి, మురిపిరాల, గ్రామాలలో వరి ధాన్యం కేంద్రాలను ఐకెపి కేంద్రాలను ప్రారంభిస్తారని ఏపీఎం గోదాసు నరసింహ, పత్రిక ప్రకటనలో తెలిపారు

## నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల ధర్నా



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక !! పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (టి.జి.ఇ.జె.ఏ.సి) రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహ అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా జె.ఏ.సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 2023 నుండి రావలసిన రెండవ పి.ఆర్.సి.ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు రావలసిన పెన్షన్ ప్రయోజనాలను ఏకకాలంలో చెల్లించాలని కోరారు.

## డిమాండ్లు పరిష్కరించాలంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

**అడ్డగూడూరు, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త):**



ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మిక, పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండలంలోని ఉద్యోగులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. నాలుగు ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రెండో పి.ఆర్. సి.ను 51!! ఫిట్మెంట్‌తో జూన్ 2లోపు అమలు చేయాలని, రూ.13,000 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య కార్డులు అమలు చేసి, మే 1 నుంచి కొత్త ఇహెచ్ఎస్ పథకం ప్రారంభించాలని కోరారు. అలాగే సిపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించి, 2004 సెప్టెంబర్ 1తేదీకి ముందు నియామకులైన వారికి ఓపీఎస్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో శంకరయ్య, కన్వీనర్ రవీందర్, చైర్మన్ రాంరెడ్డి, దేవేందర్ రావు, యాకస్వామి, నర్సింహ్మా,వెంకటేశ్వట్ల, సాంశన్,వీరస్వామి, రాములు, రామచంద్రారెడ్డి,రాజ్యవర్ధన్ రెడ్డి,విజయలక్ష్మి ృ, అవుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పై వినతిపత్రం అందచేత

మాడుగులపల్లి, ఏప్రిల్ 17(ప్రభాత వార్త

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం ఎంఈఓ వెంకటమ్మ తో కలిసి తహసీల్దార్ కు వినతిపత్రం అందచేసిన ఉపాధ్యాయులు. ఈ సందర్భంగా, తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ,మండల బాధ్యులు మద్దిరాల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న, పిఆర్సీ అమలు, పెండింగులో ఉన్న బిల్లుల విడుదల గురించి, ఉద్యోగుల పెన్షన్స్, ఆరోగ్య కార్డుల మంజూరి, సిపిఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్



ను పునరిద్దరించాలని, 2004 కు ముందు ఉపాధ్యాయులుగా నియామక మైన వారికి ఓపిఎస్ అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఎమ్మార్వో సరోజ పావనికి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రావుఫ్, ఉపాధ్యాయులు బిక్షం, శ్రీనివాస్ రావు,శేఖర్ రెడ్డి, శిరీష,వేణుగోపాల్ రెడ్డి, చక్రధర్, కరుణాకర్,వనం పద్మ,జగన్ తదితరు లున్నారు

## మిర్యాలగూడ



## రోడ్డు ప్రమాదాల నిర్మూలన సామాజిక బాధ్యత

మిర్యాలగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదాల నివారణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. శుక్రవారం ఎ ఏఆర్సీ ఫంక్షన్ హాల్లో జరిగిన ప్రజాపాలన,ప్రగతి ప్రణాళికలో ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఏర్పాటు చేసిన అరైవ్అలైవ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి తో కలిసి ఎస్పీ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రములో క్రైమ్ రేట్ తగ్గినప్పటికీ ఆక్సిడెంట్ మరణాలు పెరుగుతున్నాయన్నారు. ప్రమాదాల నివారణకు వాహన దారులు ప్రజలు కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ప్రధానంగా హెల్మెట్ ధరించక పోవడం వల్ల అనేక మంది వాహనదారులు మృత్యువాత పడుతున్నారన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారికి జరిమానా విధంచడంతోపాటు కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగితే వెంటనే 100 లేదా 108కి సమాచారం అందించాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్లో బాధితులకు వైద్య సేవలు అందితే ప్రాణాలు నిలబడతాయని, క్షత గాత్రులని సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ప్రమాద బాధితులకు ఆసుపత్రికి తరలించిన వారికి రహవీర్ పథకం ద్వారా మొదటిసారి రూ. 25వేలు, రెండోసారి రూ. 50,మూడోసారి రూ. 1లక్ష వరకు పరిహారం అందించడం.జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హైవేల వెంట ఉన్న మద్యం దుకాణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున వాటిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించి తమ గమ్యస్థానాలకు సేఫ్ గా వెళ్లాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే నిర్వహిస్తున్న ఉచిత పెరుగన్నం పంపిణీలో జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ పాల్గొని పేదలకు పెరుగన్నం పంపిణి చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్రాజు, సీఐలు నాగభూషణ్, సోమనర్సయ్య, పీఎస్ఐ. ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీషనవీన్ తోపాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

## సూచిక బోర్డుల ఏర్పాటు

మాడుగులపల్లి, ఏప్రిల్ 17(ప్రభాతవార్త




మండలంలోని, కల్వలపాలెం గ్రామానికి నాలుగు వైపుల గ్రామానికి చెందిన నేమ్ బోర్డులను సర్పంచ్ చిట్యాల సునీత దానియేలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి ముఖ ద్వారం వద్ద సూచిక, నేమ్ బోర్డ్ లు లేకపోవడం వలన గ్రామం లోకి వచ్చే కొత్తవారు,ఇతర ప్రయాణికు లకు ఇబ్బందులుఉండకూడ దనే ఉద్దేశ్యం తో,గ్రామానికి నాలుగు వైపుల,నేమ్ బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి వెంట ఉప సర్పంచ్ కేసాని ప్రభాకర్ రావు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చింత కాయల సతీష్ యాదవ్, పంచాయతీ సిబ్బంది లింగయ్య, దాసు తదితరులున్నారు

## పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

ఉద్యోగ, గెజిటెడ్, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ సంఘాల నిరసన

..మిర్యాలగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త




మిర్యాలగూడ టీజీఈ జెఏసి ఆధ్వర్యంలో ఉద్యోగ, గెజిటెడ్, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టి కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. టిఎన్ జి ఒఎస్ చైర్మన్ టి సైదులు గంగపుత్ర, రాందాసు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సాజిద్ అలీ, మధుసూదనా చారి,నారాయణ స్వామి, శ్రీనివాస్ రెడ్డి, రామిరెడ్డి,డి కృష్ణ నాయక్,ఎండి. అజిముద్దీన్ లు మాట్లాడుతూ ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న 4 ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పిఆర్ సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి జూన్ 2 లోపు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు నెలకు రూ 700 కోట్లు విడుదల చేస్తున్నప్పటికీ రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారని బకాయిలు భారీగా పెరిగిపోతున్నాయన్నారు. ఏక మొత్తంలో పెండింగ్ లో ఉన్న రూ 13,000 వేల కోట్లు వెంటనే విడుదల చేసి పెన్షనర్లను వారి కుటుంబాలను ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని, మే 1 తేదీ నుండి ఉద్యోగులు పెన్షనర్లకు వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ (సిపిఎస్) రద్దుచేసి పాత పెన్షన్ స్కీం (ఓ పి ఎస్) పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన నాలుగు సమస్యలతో పాటు దీర్ఘకాలికంగా ఉన్న 64 అంశాలలో పెండింగ్ లో ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలని వారు కోరారు.

## సామాజిక సేవలు అభినందనీయం



మిర్యాలగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సౌజన్యంతో మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ ప్రాంగణంలోప్రతిరోజు మధ్యాహ్నం 3 వేల మందికి పంపిణీ చేసే ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం (4వ రోజు) శుక్రవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) తో కలిసి నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ పెరుగన్నం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేసవి కాలంలో వివిధప్రాంతాల నుంచి మిర్యాలగూడకు వచ్చేసే ప్రజలు,రైతులు కార్మికులకు ఉపశమనం కోసం ప్రతిరోజు సుమారు 3 వేల మందికి పెరుగన్నం పంపిణీ చేయడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐలు నాగభూషణ్ రావు, సోమ నరసయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,కౌన్సిలర్లు దేశిడి శ్రీలేఖ శేఖర్ రెడ్డి, ఆంగోతు చక్రినాయక్, అవుట శ్రీనివాస్,శ్రీనులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 81,85 లను అమలు చేయాలి

మిర్యాలగూడ,ఏప్రిల్ 17. ప్రభాత వార్త:.




61 ఏళ్లు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిర్దేశించిన జీవో నెంబర్ 81, 85ను వెంటనే అమలు చేయాలని వీఆర్ఏల డివిజనల్ అధ్యక్షులు ముద్దం నాగరాజు అన్నారు. శుక్రవారం ఆయన ఈ మేరకు తహశీ ల్దార్ పి. శ్రీనివాస్ కు తమ డిమాండ్లతో కూడిన విన తి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రధాన డిమాండ్లలో అర్హులైన వీఆర్ఏల వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగపతిబాబు, విజయలక్ష్మి మ, యాకోబ్, వెంకన్న తదితరులున్నారు.

## వేతన స్థిరీకరణ కమిటీ సిఫారసులను వెంటనే అమలు పరచాలి

త్రిపురారం, ఏప్రిల్ 17. ప్రభాతవార్త:.

2024 నుండి అమలు పరచవలసిన వేతన స్థిరీ కరణ కమిటీ సిఫారసులను జూన్ 2 నుండి అమలు పరచాలని ఉద్యోగ,ఉపాధ్యాయ జేఏసీ డిమాండ్ చేసింది. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం ఉద్యోగ,ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం తహశీ ల్దార్ గాజుల ప్రమీలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ప్రధానోపాధ్యాయులు రామావత్ రవి, నూనె సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ 2024 నుండి అమలుపరచాల్సిన పి ఆర్ సి ని ప్రభుత్వం పట్టించుకోకపోగా ఏళ్ల తరబడి పెండింగ్ బిల్లులు అమలుకు నోచుకోకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. తక్షణమే పెండింగ్ బిల్లులు మంజూరు చేసి జూన్ 2 నుండి నూతన పిఆర్సి అమలు చేయడం తో పాటు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు అందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేర కు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి రామ నర్సయ్య, యుటిఎఫ్ అధ్యక్షులు మధుసూదన్, రెవిన్యూ, పంచాయతీ రాజ్ ఉద్యోగులు సైదులు, దీప, పోషయ్య, పెర్ల ఊర్మిళ, రాజేందర్ కుమార్, పులిజాల విష్ణు కుమార్,జె.సైదులు సైదా నాయక్ తదితరులున్నారు. అదేవిధంగా మండలంలోని చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి తమ డిమాండ్లను అమలు చేయాలంటూ నిరసన వ్యక్తం చేశారు

## ఉద్యోగ జేఏసీ నిరసన

మిర్యాలగూడ, ఏప్రిల్ 17 వాతవార్త



అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల పెండింగ్ పిఆర్సి, డిఏ బిల్లుల చెల్లింపు, ప్రమోషన్లు మౌలిక వసతుల కల్పన కోరుతూ ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ పిలుపు మేరకు మిర్యాలగూడ మండలం జడ్పీ గూడెం జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు బొలిశెట్టి బిక్షపతి, గుడిపాటి కోటయ్య యాదవ్, దామోదర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాసరెడ్డి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులసమస్యలుపరిష్కరించాలని నిరసన తహసిల్దార్ కు వినతి పత్రం

**నేరేడుచర్ల ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని టీజీఈ జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేసినేరేడుచర్ల తహసీల్దార్ సురగి సైదులు కు వినతి పత్రాన్ని అందజేశారు, పి ఆర్ సి కమిటీ ఏర్పాటు చేసి




సుమారు 30 నెలలు పూర్తయినందున 51 శాతం ఫిట్మెంట్ తో రెండవ పి ఆర్ సి ని జూన్ 2 లోపు అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని, ఉద్యోగులకు పెన్షనర్లకు ఆరోగ్య కార్డులు మంజూరు చేసి తక్షణమే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, కాంట్రిబ్యూషన్ పెన్షన్ రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరణ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు, వినతి పత్రం ఇచ్చిన వారిలో టీజీఈ జేఏసీ కన్వీనర్ చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చైర్మన్ రెడ్డిపల్లి శీనయ్య, కో కన్వీనర్ యడవల్లి సత్యనారాయణ రెడ్డి, అక్కయ్య బాబు, నాగండ్ల నరసింహారావు, వెంకటేశ్వర్లు, మాతంగి సైదులు, చల్ల ప్రభాకర్ రెడ్డి, బట్టు మధు,పుట్లూరిసత్యనారాయణ రెడ్డి, బాలు , పరశురాములు నాగమణి, సంధ్యారాణి, అశ్రమ్, దిప్లా నాయక్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కట్ట శ్రీనివాస్ రెడ్డి, నరసయ్య, నాగరాజు, చంద్రమ్మ, కొణతం వెంకట్ రెడ్డి, బొడ్డుపల్లి సుందరయ్య, బుద్ధారెడ్డి, సుందర్ రావు, ఉప్పల లక్ష్మారెడ్డి, జిన్నా రెడ్డి వీరారెడ్డి, కట్ట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## ఈనెల 19 న హిందూ సమ్మేళనానికి సర్వం సిద్ధం

**నేరేడుచర్ల ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

హిందూ సమాజాన్ని చైతన్య వంతంచేసి సమైక్య పరచడం కోసం ఈ నెల 19న నేరేడుచర్లలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో



నిర్వహించే హిందూ సమ్మేళనానికి అన్ని ఏర్పాటను పూర్తి చేశారు, హిందూ సమాజం పట్ల గౌరవభావము ఏకాత్మత భావన, అంకితభావము, సేవాగుణం తదితరాలు వికసింప చేసేందుకు నిర్వహించే ఈ సమ్మేళనానికి స్థానిక అన్ని ప్రధాన వీధుల్లో కాషాయ తోరణాలు కట్టి కాషాయ జెండాలు ఏర్పాటు చేశారు, 19న ఆదివారం ఉదయంపాత నేరేడుచర్ల లోని ఆంజనేయ స్వామి దేవాలయం నుండి మోటార్ సైకిల్ ర్యాలీ, స్థానిక ప్రధాన కూడలి నుండి సమావేశ స్థలం ఎస్ కె ఎస్ ఫంక్షన్ హాల్ వరకు ప్రదర్శనకు కావలసిన ఏర్పాట్లను పూర్తి చేశారు, ఈ సమ్మేళనంలో ధర్మ రక్షణ పీఠం జగిత్యాల డాక్టర్ లక్ష్మీ నారాయణ స్వామీజీ, అఖిలభారత ధర్మ జాగరణ ప్రముఖ ఆలే శ్యామ్ కుమార్, స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ ప్రాంత ప్రముఖ సెన్సార్ బోర్డు మెంబర్ కళ్లెం స్వప్న, లు పాల్గొని సందేశాలు ఇవ్వనున్నారని అధిక సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హిందూ ధర్మపరిరక్షణ సమితి కోరారు

## అంగన్వాడీ పోషణ పక్వాడ కార్యక్రమం

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 17,ప్రభాత వార్త :**

హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని 8 వ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్ర మం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెక్టార్ సూపర్ వైజర్ ఎస్. సోమమ్మ మాట్లాడుతూ తల్లిబిడ్డల



ఆరో గ్యం, పోషణ, బాలల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పలు ముఖ్య కార్యక్రమాలు నిర్వహించ డం జరుగుతుందని తెలిపారు. తల్లిబిడ్డల మధ్య పరస్పర అను బంధాన్ని పెంపొందించేలా తల్లి బిడ్డల మధ్య ఉండే సంబంధాల మీద మహిళలకు గర్భిణులకు, మాతృమూర్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లు లు పిల్లలతో ఆహారం తినిపించే సమయంలో మాట్లాడడం, ఆటల ద్వారా నేర్పించడం వంటివి ప్రద ర్శించి చూపారు. అలాగే తండ్రులు ఇతర కుటుంబ సభ్యులు పిల్లల ఎదుగుదలలో కీలక పాత్ర పోషిం చాలని సూచించారు. పిల్లల భాషా నైపుణ్యాల అభివృద్ధి కోసం స్టోరీ టెల్లింగ్ !! లాంగ్వే జ్ సెషన్స్ నిర్వ హణ పిక్చర్ కార్డులు, కథలు, పాట ల ద్వారా చిన్నారులను మాట్లాడే లా ప్రోత్స హించారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ టీచ ర్ షాజాదీ బేగం, సరళ కుమారి, గర్భిణీలు, బాలింతలు ప్రీ స్కూల్ పిల్లల తల్లి దండ్రులు. హెల్పర్స్ పాల్గొన్నారు

## సీనియర్ సివిల్ జడ్జిగా శ్యామ సుందర్

**హుజూర్ నగర్ క్రైం , ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**

భువనగిరి అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న ఎన్ శ్యామ సుందర్ ను హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జిగా నియమస్తూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు.



ఇంతకు మునుపు సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేసిన రాధాకృష్ణ చౌహాన్ పదోన్నతి పై బదిలీ కాగా అప్పటినుండి హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి పోస్టు ఖాళీగా ఉండగా కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ ఇన్చార్జి జడ్జిగా పనిచేస్తున్నారు. ఖాళీగా ఉన్న సీనియర్ సివిల్ జడ్జి పోస్టును నూతన జడ్జి నియామకము తో హైకోర్టు భర్తి చేసింది. ఈనెల 25 వ తేదీ లోగా నూతన న్యాయమూర్తి తన బాధ్యతలను స్వీకరించాలని ఆ ఉత్తర్వుల లో హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 14 మంది సీనియర్ సివిల్ జడ్జిల ను వివిధ ప్రాంతాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతి.

**మఠంపల్లి. ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మఠంపల్లి తాసిల్దార్ మంగ రాథోడ్ కు పలువురు ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని టి జి జెఎసి చైర్మన్ వి లచ్చిరెడ్డి ఆదేశాల మేరకు వినతి పత్రం సమర్పించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గోలి రామ్మోహన్, భోగాల నరేందర్ రెడ్డి మామిడి రాజశేఖర్ వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

## ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

**చింతలపాలెం( ప్రభాత వార్త ) ఏప్రిల్ 17:**

ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికుల వేదిక (గిబినిరితిది) ఆధ్వర్యంలో శుక్రవారం చింతలపాలెం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శనను మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిర్వహిస్తూ తహసీల్దార్ రామకృష్ణ రెడ్డి కి వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్లపై ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంకా అమలుకాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్సీ అమలు, ఫిట్‌మెంట్ పెంపు, పెండింగ్ సమస్యల పరిష్కారం, పాత పెన్షన్ విధానం (వీశిళీ) అమలు వంటి కీలక అంశాలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే సహించేది లేదన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఉద్యోగులు తహసిల్దార్ రామకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆత్రేయ, రిటైర్డ్ ఆర్ఐ వాసు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి అలయంలో ప్రత్యేక పూజలు

**హుజూర్ నగర్ రూరల్ , ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరహా లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం లో స్వామి వారి కళ్యాణ మహోత్స వం జరిగి శుక్రవారం నాటికి 16వ రోజులు అయిన సందర్భంగా జరిగే క్రతువును అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున స్వామివారికి నిత్య పూజాది కార్యక్రమాల అనంతరం గోదాదేవి అమ్మవారికి కుంకుమ పూజ , గోశాలలోని గోమాత లకు పూజ కార్యక్రమం మహిళా భక్తులు , పాలకవర్గ సభ్యుల చేత అత్యంత వైభవంగా జరిపించారు. అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యానిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్తలు యరగాని సతీష్, పార్థన బోయిన గంగయ్య, గూడెపు నాగలింగం, పిట్టల గురవయ్య, అద్దంకి సంధ్య, కస్తాల శంకర్, అరుణ్ కుమార్ దేశ్ముఖ్, యరగాని నాగరాజు, అద్దంకి నాగేశ్వరరావు, గోపాలం వెంకన్న, నాగార్జున రెడ్డి, వెంకటేశ్వర్లు, నరసమ్మ, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్ భక్తులు పాల్గొన్నారు.

## తిరుమల శెట్టి అప్పయ్య మృతి పార్టీకి తీరని లోటు.

**భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి.**

**మఠంపల్లి. ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

మఠంపల్లి మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుమల శెట్టి అప్పయ్య మృతి పార్టీకి తీరనిలోటని రాష్ట్ర భారీ



నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని రఘునాధపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తిరుమల శెట్టి అప్పయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం ఆయన మృతి చెందాడు ఈ సందర్భంగా మంత్రి ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అప్పయ్య కాంగ్రెస్ పార్టీ లోగత 40 సంవత్స రాలుగా వివిధ హోదాలలో పని చేశాడని మండలంలో పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశాడని నా చిరకాల మిత్రుడు, ఆప్తుడు శ్రేయోభిలాషి అప్పయ్య మరణం అత్యంత బాధాకరమని అన్నారు వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ మండల వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అప్పయ్య మృతి పట్ల సంతాపం తెలియజేశారు.

## ఘనంగా జాతీయ అగ్నిమాపక సేవల దినోత్సవం వేడుకలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్తగ్ని**

ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలనియాదాద్రి భువనగిరి జిల్లా ఫైర్ ఆఫీసర్ మధుసూదన్ రావు తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని దివిస్ పరిశ్రమలో శుక్రవారం జాతీయ అగ్నిమాపక సేవల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన నివారణ చర్యల గురించి సిబ్బందికి మాస్ డ్రిల్లింగ్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ జీఎం బాలకిషోర్, ఈ హెచ్ ఎస్



ఏజీఎం ఎం సాంబశివరావు, ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శివాజీ, దివిస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, భద్రత అధికారులు కే ఉమా మహేష్, ఎల్ రంగారావు, ఎన్ వి డి ప్రసాద్, భద్రత సిబ్బంది, పరిశ్రమ ఉద్యోగులు గోపి తదితరులు పాల్గొన్నారు

## ఎలివేటెడ్ పిల్లర్ బ్రిడ్జితో పాటు బస్టాండ్ వద్ద అండర్‌పాస్ ఏర్పాటు చేయాలి

**నేషనల్ హైవే అథారిటీ అధికారులకు వినతిమునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడి**

**చౌటుప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి 65 విస్తరణ లో భాగంగా చౌటుప్పల్ పట్టణంలోఎలివేటెడ్ పిల్లర్ బ్రిడ్జి తో పాటు ఆర్టీసీ బస్టాండ్ వద్ద అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నేషనల్ హైవే అథారిటీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. చౌటుప్పల్ పట్టణ అభివృద్ధి, వ్యాపార రంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుత ప్రణాళికలో ఉన్న ఆర్ ఈ వాల్స్, వియూపి ల స్థానంలో పిలర్లపై ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ పరిధిలో రహదారి పక్కన విస్తృతంగా నివాసాలు, వ్యాపార సంస్థలు ఉన్నాయని తెలిపారు. ఆర్ ఈ వాల్స్ వల్ల నివాస ప్రాంతాలు, వ్యాపారాల మధ్య విభిన్నత ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. . ఇది ప్రయాణికులకు సురక్షి త మార్గం కల్పించడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుందని ఆయన అధికారులకు



వివరించారు. ప్రజల నుంచి కూడా ఎలివేటెడ్ కారిడార్, అండర్‌పాస్ ఏర్పాటుకు విస్తృతంగా అభ్యర్థనలు వస్తున్నాయని, ఈ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని నేషనల్ హైవేస్ అథారిటీ అఫ్ ఇండియా అధికారులను కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ తాడూరి పరమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్, ఊదరి యాదయ్య, రాజరత్నం, యాదయ్య, మాజీ సర్పంచ్ ఎం దయాకరాచారి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉడుగు మల్లేష్, తోర్పునూరి మల్లేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, మున్నా, భీమగోని మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలలో గోల్డెన్ అవర్ ఎంతో ముఖ్యమైంది

**చౌటుప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో మొదటి గంట (గోల్డెన్ అవర్) ఎంతో ముఖ్యమైందని చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి మన్మధ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ క్యాంపైన్ 2026 ప్రోగ్రాంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా రోడ్డు భద్రత కార్యక్రమం ఈనెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. శుక్రవారం గోల్డెన్ అవర్ ట్రైనింగ్ లో భాగంగా ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలోని ప్రభుత్వ హాస్పటల్ వద్ద డాక్టర్లు, అంబులెన్స్ డ్రైవర్లు, వాలంటీర్లూ, అక్కడున్న ప్రజలందరికీ రోడ్డు ప్రమాద సమయాల్లో అత్యవసర స్పందన పై, గోల్డెన్



అవర్ ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భంలో తీసుకోవలసిన ఫస్ట్ ఎయిడ్, బాధితులను సురక్షి తంగా తరలించడం వంటి జాగ్రత్తలు,100 / 112 ఎమర్జెన్సీ కాల్స్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, చౌటుప్పల్ ఎస్ ఐ ఉపేందర్ రెడ్డి, సిబ్బంది, డాక్టర్లు, అంబులెన్స్ డ్రైవర్లు, వాలంటీర్లు, ఆశ వర్కర్లు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిడిమాండ్లను పరిష్కరించాలి

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

డివిజన్ కేంద్రాలలో టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ రోజు తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపు మేరకు మండల ఇంచార్జ్ డిప్యూటీ తహశీల్దార్ బి. మమత ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్‌లు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం తో చర్చలు జరిపిన సందర్భంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన 64 డిమాండ్లను వెంటనే పరిష్కరించి ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికులకు మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జుబెరుద్దిన్, కట్ట పాండు, నిర్మల , సుజాత, రేణుక ,గ్రామ పాలన అధికారులు శ్రీను, నరసింహ, రాము, బాలరాజు, పుండరీకం, పరుశరాములు రాధ, రాధ, బొమ్మగాని ముత్యాలు, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు యం. రామకృష్ణ రెడ్డి , గోపి ప్రబాకర్ , వంశీ కృష్ణ , బిక్షం రెడ్డి, రేగాట్టే రమాదేవి, రజిని దేవి. మధురి , రాము, చలపతి రెడ్డి అనిల్ రెడ్డి, శ్రీనివాస్ నాగరాణి, టీజీఓ జిల్లా నాయకులూ దాసరి జానయ్య తదితరులు పాల్గొన్నారు






## ఎన్ హెచ్ ఎ అధికారులను కలిసిన బిజెపి నాయకులు

**చౌటుప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**



చౌటుప్పల్ పట్టణంలో నిర్మితమవుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం ను ఎలివేటెడ్ క్యారిడార్ గా మార్చాలని, బస్టాండ్ దగ్గర వెహికల్ అండర్ పాస్ నిర్మాణం చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ మునుగోడు అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీసర్ శివశంకర్ ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన రీజినల్ ఆఫీసర్ చౌటుప్పల్ పట్టణంలోని బస్టాండ్ దగ్గర వెహికల్ అండర్పాస్ ఏర్పాటు చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించి తొందర్లో నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రమనగోని శంకర్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పర్నె శ్రీను రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ఆలే శ్రీలత చిరంజీవి, బుడ్డా సురేష్, పోలేపల్లి లక్ష్మీ ్మ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ ని కలిసిన కాంగ్రెస్ నేత జక్కలి

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**



రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఢిల్లీలో సీఎం అధికార నివాసంలో విందు ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు

## పాడి గేదెల పథకం దరఖాస్తుల గడువు పొడిగింపు

**యాదాద్రి భువనగిరి,బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న షెడ్యూల్డ్ కులముల కార్యాచరణ ప్రణాళిక 202526లో భాగంగా (2) పాడి గేదెల పథకానికి సంబంధించిన దరఖాస్తుల గడువును అధికారులు పొడిగి ంచారు. ముందుగా నిర్ణయించిన గడువు ముగియడంతో మరింత మంది అర్హులైన అభ్యర్థులకు అవకాశం కల్పించేందుకు దరఖాస్తుల స్వీకరణను ఏప్రిల్ 16, 2026 నుంచి ఏప్రిల్ 23, 2026 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన షెడ్యూల్డ్ కులముల అభ్యర్థులు ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అనంతరం దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని అవసరమైన పత్రాలను జతచేసి గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో, పట్టణ ప్రాంతాలకు చెందిన వారు మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలి. ఈ అవకాశాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పత్రికా ప్రకటనలో సూచించారు

# బిజెపి ఎంపీల ఫ్లెక్సీలు దగ్ధం

**నేరేడుచర్ల ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

బిజెపికి చెందిన కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఆంధ్ర విభజన భారత్ పాక్ విభజనతో పోల్చుడాన్ని నిరసిస్తూ శుక్రవారం నేరేడుచర్లలో



సిపిఐ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రానికి చెందిన 8 మంది ఎంపీల ఫ్లెక్సీలను దగ్ధం చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ , ప్రజా సంఘాల నాయకులు పెరుమాళ్ళ సతీష్ కల్లూరు మాజీ సర్పంచ్ నాగరాజు మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకల రాజు శ్రీను తక్కెళ్ళ నాగార్జున బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం నాయకుడు అవిరేడ్ల గురవయ్య బండి శ్రీనివాస్ దోమకొండ మనోజ్ పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం

**చింతలపాలెం (ప్రభాతవార్త) ఏప్రిల్ 17 :**

మండలంలోని ఎర్రగుంట తండా గ్రామంలోని మొదటి అంగన్వాడి సెంటర్ నందు పోషణ పక్వాడ ఆచరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లి బిడ్డల మధ్య పరస్పర



అనుబంధాన్ని పెంపొదించడం గురించి చర్చించారు. పిల్లలలో భాష నైపుణ్యాలను మెరుగుపరచడం, ఆటల ద్వారా అభ్యాసన పద్ధతుల గురించి, ఆహారం తినిపించే సమయంలో పిల్లలతో మాట్లాడటం ఇంట్లో అందుబాటులో ఉన్న వస్తువులతో ఆడుకోవడం వంటి తదితర విషయాలపై అవగాహన కల్పిస్తూ వివరించారు. అదేవిధంగా తొలి ఆరేళ్ల వయసులో పిల్లల మెదడు అభివృద్ధి, పిల్లలకు సరైన ప్రేరణ ఆటలు, సంభాషణ ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించారు. అంతే కాకుండా తల్లులు, గర్భిణీ స్త్రీలు చిరు ధాన్యాలు, మంచి పోషకాహారాలు తీసుకుంటే ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో చింతలపాలెం సూపర్వైజర్ సరిత, నగ్మా ఆశ వర్కర్, తల్లులు, అంగన్వాడి పిల్లలు పాల్గొన్నారు.

# వైశాఖ అమావాస్య అన్నదానానికి అపూర్వ స్పందన

**నేరేడుచర్లఏప్రిల్18 ప్రభాతవార్త**

నేరేడుచర్లలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వైశాఖ అమావాస్య అన్న వితరణకు అపూర్వ స్పందన లభించింది, సుమారు 500 మంది అన్న ప్రసాదం స్వీకరించారు, ఆర్యవైశ్యుల దాతల సహకారంతో 18 నెలల నుండి నిర్వహిస్తున్న అమావాస్య అన్న వితరణపట్లపలువురుఅభినందించారు ,ఈ కార్యక్రమంలో కంది బండ శ్రీనివాసరావు పోలిశెట్టి వెంకటేశ్వర్లు (పివిటి) రాచకొండ శ్రీనివాసరావు కొత్త లక్ష్మణ్ ఊటుకూరు నటరాజ్ ఉప్పల పుల్లయ్య పోతుగంట సత్యం కొక్కుండ్లవెంకటేశ్వర్లు నీల రామ్మూర్తి చందా కిషన్ చారగుండ్ల వెంకటేశ్వర్లు వీరవెల్లి శ్రీను భువనగిరి అంజయ్య జగిని సురేష్ చెక్క లక్ష్మణ్ ఒరుగంటి గణేష్ పాల్వాయపాల్గొన్నారు నోముల రామారావు నీలా శ్రీనివాస్ కందిబండ సైదయ్య మాశెట్టిసైదయ్య గుంటూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించి వెంటనే నిధులు మంజూరు చేయాలని ఉద్యోగ ఉపా ధ్యాయ పెన్షనర్ల జేఏసీ నాయకులు కోరారు. శుక్రవారం ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో మధ్యా హ్నం భోజన విరామ సమయంలో పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరస న తెలిపి డిమాండ్లతో కూడిన విన తి పత్రాన్ని అందించారు. ఈ సంద ర్భంగా



వారు మాట్లాడుతూ దీర్ఘకా లం పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల నాలుగు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. తెలంగా ణ ప్రభుత్వం పి ఆర్ సి కమి షన్ రిపోర్ట్ జూన్ 2 లోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి కాలాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఇక పొడిగించవద్దని కోరారు. రిటైర్ అయిన ఉద్యోగులందరికీ వారి పెండింగ్ బిల్లులు ఏకకాలంలో చెల్లించాలని కోరారు. కొత్త ఆరోగ్య కార్డుల కోసం విధివి ధానాలను రూపొందించి తక్షణమే నగదు రహి త హెల్త్ కార్డులను అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న సిపిఎస్ విధానం రద్దు చేసి ఓ పి ఎస్ విధానం ప్రవేశ పెట్టాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాల నాయకులు అంకతి అప్పయ్య, దేవదానం, ఎం ఎస్ ఎన్ రాజు , కెవిఎన్ మూర్తి, రేపాకుల కోటయ్య, వేముల శ్రీను, పి రామ కృష్ణ, కర్నే వెంకటేశ్వర్లు, మన్నెం వెంకట్ రెడ్డి, కేవీ సత్యనారాయణ తదితర ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

**హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్17, ప్రభాతవార్త :**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని రైతు సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుగ్గి బ్రహ్మం అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ మండల రైతు సంఘం 3 వ మహాసభ గోపాలపురం గ్రామంలో మీగడ రాములు అధ్యక్షతన నిర్వహించారు . ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ రైతు అప్పులు చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. దళారుల దోపిడీ, అకాల వర్షాలు కొనుగోలు కేంద్రాల ఆలస్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రైతు భరోసా ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు . పరిశ్రమల్లో తయారుచేసిన వస్తువులకు యాజమాన్యం ధర నిర్ణయిస్తే రైతు పండించిన పంటకు రైతు ధర నిర్ణయించుకునే అధికారం లేదని అన్నారు. రానున్న సీజన్ లో యూరియా యాప్ ను తొలగించి పాత పద్దతి లోనే యూరియా అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు . కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పోసనబోయిన హుస్సేన్, రైతు సంఘం మండల అధ్యక్షులుగా పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు చందాల బిక్షం, షేక్ సైదా, అన్నపు నేని మాధవరావు ,కట్టా కృష్ణారావు ,పారుపల్లి శ్రీను చింతకుంట్ల సైదయ్య ,శీలం బుజ్జిబాబు, చికూరి నాగేంద్రమ్మ ,చికూరి తిరపయ్య , గోపయ్య ,చిన్న సాయిలు తదితరులు పాల్గొన్నారు.




# అమరుల ఆకాంక్షలు నెరవేర్చేందుకే కల్వకుంట కవిత కొత్త పార్టీ

**తెలంగాణ జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్..**

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏ ఆశయాలు లక్ష్యాల కోసం పోరాటం జరిగిందో అవి సాధ్యపడనందుకే తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క పోరాట బాట ఎంచుకున్నారని తెలంగాణ జాగృతి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మా యిల్ అన్నారు. శుక్రవారం హుజూ ర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్లో కవితక్క స్థాపించబోయే నూతన పార్టీ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి అనంతరం



జరిగిన తెలంగాణ జాగృతి ముఖ్య నాయకుల సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడు తూ సంపూర్ణ సర్వోదయ తెలంగా ణ సాధనే లక్ష్యంగా కవితక్క ప్రజ ల్లోకి వచ్చి పోరాడుతున్నారని ఆయన అన్నారు.అసమర్థ ప్రభు త్వాలపై ప్రజలు తిరుగుబాటు సమయంలో కొత్త పార్టీలు ఆవిర్భ వించడం సహజమేనని, అమరుల ఆకాంక్షల నెరవేర్చేందుకు కవితక్క నేతృత్వం లో నూతన పార్టీ ఈ నెల 25 న ఆవిర్భవించబోతుందన్నారు. రాష్ట్రం లో ప్రధాన పార్టీలు అని చెప్పుకుంటున్న కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు ప్రజలకు ఏం అభివృ ద్ధి చేయక తెలంగాణ యువతతో పాటు సామానులు ఎంతో ఇబ్బం దులు పడుతున్నారన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజల కు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టా రు. ప్రజా సమస్యల కంటే పార్టీల నాయకులకు పదవులు, ఆస్తులు సంపాదించుకోవడానికే చూస్తున్నా రని విమర్శించారు. తెలంగాణ ప్రజల, రాష్ట్ర అభివృద్ధి కాంక్షి స్తూ ముందుకు వస్తున్న కవితక్కకు అందరూ మద్దతు పలకాలని కోరా రు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి రాష్ట్ర నాయకు లు కేఎల్ఎన్ రావు, మందడి సోమి రెడ్డి జిల్లా కార్యదర్శి గోవర్ధన్, నాయకులు ధరావత్ లక్ష్మణ్ చంటి, నరసింహారావు రాహుల్, నాగుల్ మీరా, వేణు నకి రేకంటి చిరంజీవి, ధరావత్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాలయ భూముల రక్షణకు ఆలయ పాలకవర్గం కట్టుబడి ఉంది

**ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్**

**హుజూర్ నగర్ రూరల్ , ఏప్రిల్ 17 , ప్రభాతవార్త:**

హుజూర్ నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయ భూములను అన్యాక్రాంతం అవుతున్నాయని సోషల్ మీడియా లో జరుగుతున్న ప్రచారంను నమ్మవద్దని ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు లు స్పష్టం చేసారు . శుక్రవారం ఆలయ అవరణలో విలేఖరులతో వారు మాట్లాడుతూ దేవాలయ భూముల విషయంలో ఏవైనా సమస్యలొస్తే గ్రామ ప్రజలు, యువకుల అభిప్రాయాల మేరకు పార్టీలకు అతీతంగా ఏకమయ్యి దేవాలయ భూములను రక్షించుకుంటామని, దేవాలయ భూముల రక్షణకు ఆలయ పాలకవర్గం, గ్రామ పంచాయతీ పాలకవర్గం కట్టుబడి ఉంటుందని వివరించారు . సమావేశంలో ధర్మకర్తలు యరగాని సతీష్, పార్థన బోయిన గంగయ్య, గూడెపు నాగలింగం, పిట్టల గురవయ్య, కస్తాల శంకర్ పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డితెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**

**బొమ్మలరామారం ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

:రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి అవి వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర టి జి ఆర్ ఎస్ ఏ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొండం వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదని ఆయన అన్నారు.ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతోనే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నేడు భోజన విరామ సమయంలో డివిజన్, మండల కేంద్రాలలో ఆర్డీఓలకు, తహాశీల్దార్లకు వినతిపత్రాలను ఇవ్వడం జరిగింది ఆయన అన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ టీజీఈ జేఏసీ ప్రధాన డిమాండ్లు అయినటువంటిజూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలని రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి.హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలని సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి.




2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలని పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కోరారు.త్వరలోనే డిమాండ్లన్నీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో: జిల్లా టిజిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ సునీల్ కుమార్. టీజీ ఆర్ఎస్ఏ జిపియో నాయకులు డి నరేష్ నాయక్. మరియు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

# రైస్ మిల్లర్లు ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలి

**.కొనుగోలు కేంద్రాలకు పెద్ద మొత్తంలో వస్తున్న ధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన ధాన్యం దించుకోవాలి. రబీ ధాన్యం సేకరణలో మిల్లర్లు రైతుల పక్షాన నిలబడి పూర్తి సహకారం అందించాలి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఏప్రిల్ 17**

శుక్రవారం అయన తన ఛాంబర్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లు, ధాన్యం సేకరణ కు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలకు రబీ ధాన్యం పెద్ద ఎత్తున వస్తు న్నందున రైస్ మిల్లర్లు జాప్యం చేయకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే అన్లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. వివిధ కారణాలతో మిల్లుల వద్ద లారీలు అన్లోడ్ కాకుండా నిలిచిపోకూడదన్నారు. రబీ ధాన్యం సేకరణలో మిల్లర్లు రైతుల పక్షాన నిలబడి వారికున్న పూర్తి సామర్థంతో వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు అన్లోడ్ చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, మరో 15 రోజుల్లో మరో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున మిల్లర్లు పూర్తి సామర్థంతో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. తాలు, లారీలు తదితర కారణాలతో ఎలాంటి కొర్రీలు విధించకుండా ధాన్యాన్ని దించుకోవాలని, ఈ విషయంలో రైతులకు పూర్తి సహకారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి నోటిఫైడ్ లారీలను ఏర్పాటు చేయమని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను ఆదేశించారు. ఈ విషయంలో మిల్లర్లతో పాటు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సహకరించాలన్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు పూర్తిస్థాయిలో లారీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు చర్యలు , తీసుకుంటా బ్యాంకు గ్యారెంటీ, మిల్లర్ అగ్రిమెంటు సమర్పించని మిల్లర్లు తక్షణమే ఇవ్వాలని ఆదేశించారు. ధాన్యం సేకరణలో ఎట్టి పరిస్థితులలో రైతులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించవద్దని ఆయన తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు, వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తడవకుండా, పాడవకుండా ముందుగానే కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం లోడింగ్ లో ఒకే వెరైటీని మాత్రమే లోడ్ చేసి పంపించాలని, "ఏ" గ్రేడ్ ధాన్యంతో కామన్ వెరైటీలు కలిపి పంపించకూడదని చెప్పారు. ఇప్పటివరకు ఆయా మిల్లుల వారిగా దిగుమతి చేసుకున్న ధాన్యం వివరాలపై నివేదిక ఇవ్వాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలి . రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, రబీ ధాన్యం సేకరణ పై మిల్లర్లకు పలు సూచనలు చేశారు. పౌరసరఫరాల జిల్లా అధికారులు వెంకటేశం, రామ్ పతి నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్ ,జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, శ్రీనివాస్ ,తదితరులు ఉన్నారు

## హైవే నిర్మాణ పనులపై మంత్రి సమాధానం ఇవ్వాలి

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 17, ప్రభాత వార్త**

:నల్గొండ జిల్లాలో అందులోనూ స్వయంగా రోడ్లు, భవనాలు శాఖా మాత్యులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి కళ్లముందే జాతీయ రహదారుల నిర్మాణంలో భారీ అవినీతి జరుగుతోందని బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా, నాణ్యత లేని మట్టితో రోడ్లు నిర్మిస్తున్నారని ఆయన చేసిన ఫిర్యాదుతో నేషనల్ హైవే అథారిటీ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జాతీయ రహదారుల చీఫ్ ఇంజనీర్ (దిని) ధర్మారెడ్డి, రీజనల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ నేతృత్వంలోని బృందం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పలు నమూనాలను సేకరించింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. నల్లగొండ చుట్టుపక్కల ఉన్న చెరువుల నుంచి నాణ్యత లేని మట్టిని తీసుకొచ్చి హైవే పనులకు వాడుతున్నారని, దీనివల్ల రోడ్డు త్వరగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆరోపించారు. రాష్ట్రానికే ఆర్!!బీ మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి సొంత జిల్లాలో ఇంత అడ్డగోలుగా నిర్మాణాలు సాగడం సిగ్గుచేటని ఆయన కనుసన్నల్లోనే ఈ అవినీతి జరుగుతోందా? అని ప్రశ్నించారు. సొంత గడ్డపైనే ఇంత అవినీతిని ప్రోత్సహిస్తుంటే, ఇక పొరుగు జిల్లాల్లో పనుల నాణ్యత ఏ విధంగా ఉంటుందో ఊహించుకోవచ్చని ఎద్దేవా చేశారు.అధికారుల పర్యవేక్షణ బీజేపీ నేతల ఆందోళనతో కదిలిన నేషనల్ హైవే అధికారులు, పనుల్లో లోపాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. సేకరించిన శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపిస్తామని, త్వరలోనే పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని సీఈ ధర్మారెడ్డి వెల్లడించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యవేక్షణలో జరుగుతున్న పనుల్లో ఇలాంటి అవినీతి వెలుగు చూడటం ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో కలకలం రేపుతోంది. దీనిపై మంత్రి సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి హెచ్చరించారు



# కన్న తండ్రే కర్కోటకుడు

**..బాతులు మేపెందుకు 5 ఏండ్ల కొడుకును రూ. 70 వేలకు విక్రయించిన తండ్రి .**

**.బిక్షాటన కోసం మరో 15 మంది చిన్నారులను విక్రయించినట్లు ఆరోపణలు**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



కన్న వారే కాల యముళ్లుగా మారుతున్నారు. దాంపత్యంలో ఒడి దుడుకులు... అనుమానాలతో దంపత ంలు తమతో పాటు తమ సంతానాన్ని చంపుకుంటున్న పరిస్థితులు సమాజాన్ని కలచి వేస్తు ఒడగ ా....డబ్బుల కోసం కన్న తండ్రే తన పిల్లలను అమ్ముకుంటున్న విషయం మిర్యాలగూడ పరిధిలోని దామరచర్ల మండలంలోని బాలాజీ తండాలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.... ఇటీవల బాలాజీ తండా పరిసర ప్రాంతానికి కొందరు బాతుల యజమానులు బాతులు మేపెందుకు తమ మందలతో తండా పరిసరాలలో దిగారు. రెండు రోజులుగా వారి వద్ద స్కూల్ యూనిఫాంలో ఉన్న ఓ బాలుడు ఉండటాన్ని స్థానికులు గమనించారు. మొదట వారి కుటుంబానికి చెందిన పిల్లవానిగా భావించినప్పటికీ, తరచూ విలపిస్తూ ముబావంగా ఉంటున్న చిన్నారిని స్థానికులు సముదాయించే ప్రయత్నం చేయగా, బాలుడు ఏడుస్తూ తన తల్లిదండ్రులు తనను డబ్బులకు అమ్మేశారంటూ వాపోయాడు. దీంతో గ్రామస్తులు సదరు బాతుల మంద యజమానిని నిలదీశారు. దీంతో ఆంధ్రప్రదేశ్లోని, పల్నాడు జిల్లా వినుకొండ నుండి ఓ వ్యక్తి వద్ద రూ. 70 వేలకు బాలున్ని కొనుగోలు చేశానని తెలిపాడు. ఒప్పందం ప్రకారం రూ.40 వేలు చెల్లించినట్లు పేర్కొన్నాడు. చిన్నారి తండ్రికి ముగ్గురు భార్యలున్నారని పిల్లల్ని కని అమ్ముకోవడమే వారి పనిగా ఉందని తెలిపినట్లు సమాచారం. ఇప్పటికే 15 మంది చిన్నారులను హ్యూమన్ ట్రాకింగ్ మాఫియా ముఠా సభ్యులకు వారిని విక్రయించాడని, ఆ చిన్నారుల చేత హైదరాబాదు లాంటి పట్టణాలలో బిక్షాటన చేయిస్తున్నారనే విషయం వారి ద్వారా బయటపడినట్లు గ్రామస్తుల నుండి సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చిన్నారులను వెట్టి చాకిరి నుండి విముక్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. విస్తరిస్తున్న అక్రమ రవాణా: వెట్టి చాకిరి నుండి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ... హ్యూమన్ ట్రాకింగ్ ముఠాల ఆగడాలు ఆగటం లేదు. అమాయకుల ఆర్థిక అవసరాలను సొమ్ము చేసుకునేందుకు కొందరు మాఫియాగా మారి బాలలను కొనుగోలు చేసి బాల కార్మికులను తయారు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం అక్రమ రవాణా ముఠాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేత

**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్17, ప్రభాతవార్త:**



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మున్సిపల్ కేంద్రంలోని ఎనిమిదో వార్డు కౌన్సిలర్ దేవరాయ కుమార్ ఆధ్వర్యంలో దోతీ లింగస్వామి యాదవ్ కు 42,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేశారు, ఈ కార్యక్రమంలో మది మధుసూదన్ రెడ్డి, సామల సుధాకర్ రెడ్డి,సామల రాజి రెడ్డి,దోతీ భాస్కర్,గంగాదేవి మహేష్,మద్ది దేవేందర్ రెడ్డి,కన్నె బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి.

**త్రిపురారం, ఏప్రిల్ 17. ప్రభాతవార్త:.**

మండల కేంద్రంలోని స్థానిక రైస్ మిల్లు సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన బైరం పెద్ద బిక్షం (67) నల్లగొండలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. గుర్తు తెలియని వాహనం మిర్యాలగూడ నుండి త్రిపురారంకు బైరంపెద బిక్షం, లక్ష్మమ్మ, పగడాల ప్రకాష్ వస్తుండగా వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి న ఘటనలో మృతుడి భార్య లక్ష్మమ్మ, పగడాల ప్రకాష్ కు తీవ్ర గాయాలు కాగా 108 లో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించటంతో మెరుగైన చికిత్స నిమిత్తం నల్గొండ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బిక్షం మృతి చెందినట్లు తెలిపారు. మిగిలిన క్షతగాత్రులు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

## జన జాతరను విజయవంతం చేయాలి



**చిట్యాల, ఏప్రిల్ 17, ప్రభాతవా**

క్తుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాల లో భాగంగా ఏప్రిల్ 19 వతేదీ నా నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిపే పూలే, అంబేడ్కర్ జన జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటెపాక కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు లు విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం పూలే, అంబేడ్కర్ జన జాతర కరపత్రాలు వారు విడుదల చేశారు. కెవిపియస్ ఆధ్వర్యంలో టీ.యన్.జీ.ఓ.భవన్ నల్లగొండ లో జరిపే ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు గాదె ఎల్లేష్, పల్లె నర్సింహా, పల్లపు పెంటయ్య, గాదె క్రిష్ణ, రుద్రవరం యాదయ్య, పార్వతమ్మ, వెంకన్న, మల్లేశం , నర్సింహా, నరేష్ తదితరులు ఉన్నారు.

## అత్యంత మహిమాన్వితం గిరి ప్రదక్షిణం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 17**



అరుణాచలేశ్వర స్వామి గిరిప్రదక్షణం ఎంత మహిమాన్వితమైనదో అంతే మహిమాన్వితమైనది చెరువుగట్టు గిరి ప్రదక్షిణం అని విహెచ్పి నల్లగొండ జిల్లా ధర్మచార్య సంపర్క ప్రముఖ్ ఉంధ్యాల ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం అమావాస్య సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడ రామలింగేశ్వర స్వామి దేవస్థానం గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని చేపట్టారు. స్వామివారి అనుగ్రహంతో గిరి ప్రదక్షిణ చేసిన వారి కోరికలు తప్పకుండా నెరవేరుతాయని, అత్యంత మహిమాన్వితమైన గిరి ప్రదక్షిణం ప్రతి నెల అమావాస్య రోజు చేపడుతున్నామని, భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అనుగ్రహంతో విజయాలు సాధించాలని ఆయన కోరారు. అనంతరం స్వామివారి అభిషేకంలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## కట్టంగూరులో బడిబాట

**కట్టంగూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త,**

కట్టంగూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట్ట కార్యక్రమం పండుగలా ప్రారంభమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి విద్యావ్యాప్తిపై అవగాహన కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తుకు సర్కారు బడులే సరైన చిరునామా అని చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఎంఈఓ అంబటి అంజయ్య మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ బడుల్లో డిజిటల్ తరగతులు, అనుభవజ్ఞులైన బోధకులు, మెరుగైన వసతులు ఉన్నాయని పేర్కొన్నారు. బడీడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని ఆయన తల్లిదండ్రుల కు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.ఆంథోనీ, చంద్రయ్య, యం.ఏ.గఫూర్, మహాలక్ష్మి, బి.నీరజ, కనకదుర్గ, శ్రీదేవి, పంతంగి విఠల్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు డా. షీబా ప్రిన్సిపాల్

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 17**

నార్కెట్పలిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా డా. ఎం. షీబా నియమితులయ్యారు. ఆమె నల్గొండ లోని ఒకేషనల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బదిలీపై ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. ప్రిన్సిపాళ్లు రాఖేంద్, ఉపేందర్, మేరీ, పద్మ, విశ్రాంత ప్రిన్సిపాల్ టి. సుధారాణి ఆమెన్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అభివృద్ధికి అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని అందరి సహకారం తో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని ప్రిన్సిపాల్ అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు హేమల, వేణుగోపాల్, నడింపల్లి వెంకటేశ్వర్లు, వెంకటేశ్, అంజిబాబు, మమత, విజయ్ కుమార్, బేబీ, సంతోష్ రాణి, రాములు, లక్ష్మి, సందీప్, తేజశ్విని, నవ్య, అరుణ, గీత, సుమ, కళ్యాణి, అనీస్, జీవన్ కుమారి, ప్రీతీ, నడింపల్లి వెంకటేశ్వర్లు తదితరులు హాజరై నూతన ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## దిష్టిబొమ్మ దహనం



**నడిగూడెం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**

తెలంగాణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బెంగళూరు బిజెపి ఎంపీ తేజశ్రీ కౌర్ ను ఎంపీ పదవి నుండి తొలగించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పార్లమెంటులో మహిళా బిల్లు, డిలీటెడ్ మిషన్ పై జరిగిన చర్చ సందర్భంగా బిజెపి ఎంపీ తేజస్వికౌర్ తెలంగాణపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా గురువారం మండల కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కాసాని గోపీనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి ఎంపీ తేజస్వి కౌర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణపై అనుషిత వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపీ వెంటనే తెలంగాణ ప్రజలకు బేసరతుగా క్షమాపణలు చెప్పాలని కోరారు. బిజెపి ఎంపీ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ బిజెపి మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు వెనకేసుకురావడం దారుణమన్నారు.తెలంగాణ ప్రజలకు తెలంగాణ బిజెపి నేతుల క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న లింగయ్య, గుండు మహేంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డి, గుండు శ్రీనివాస్ ఏపూరి సుధీర్ గుండు చిన్న శ్రీను, కాసాని వెంకన్న, ఎండి మోలానా, బీరవెల్లి తరుణ్ రెడ్డి, కత్తి విజయ్, గుండు విజయ రామారావు, మామిడి రామకృష్ణ, కంభంపాటి శ్రీను, శ్రీరాముల శ్రీను, ఎన్ఎస్ యుఐ,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళులర్పించిన నాయకులు



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 17**

మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు శిరసన వాడ వెంకన్న మాతృమూర్తి శుక్రవారం అకాల మరణం చెందారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయన వెంట గ్రామ సర్పంచ్ ధర్మయ్య, ఉపసర్పంచ్ నల్లబోతు సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు బొడిగె నరసింహ, మల్లయ్య,వార్డు సభ్యులు ఈపూరి నరసింహ, బోడిగె స్వామి, సోమనబోయిన మధు, నాగరాజు,కుక్కల వెంకన్న, బింగి శ్రీను, గణేష్,మత్స్యగిరి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## అమావాస్య సందర్భంగా భక్తులకు అన్నదానం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 17**



నిత్యం భక్తుల కొంగుబంగారంగా కొలువుదీరిన చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి స్వామివారిని దర్శించి కొలుచు కొని మొక్కులు తీర్చుకునేందుకు అమావాస్య సందర్భంగా అశేషంగా తరలివచ్చే భక్తుల ఆకలి దప్పికలను తీర్చడానికి ప్రతినెల శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్నదాన ట్రస్ట్ మరియు వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో ప్రతినెల దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.శుక్రవారం అమావాస్య సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన భక్తులు సేదతీరడానికి, ఆకలి దప్పికలు తీర్చుకోవడానికి ఎల్లారెడ్డి గూడెం ఆర్చి వద్ద గల ఆర్యవైశ్య సత్రం భవన ప్రాంగణంలో టెంట్లు వేసి నీడను కల్పించి భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. వేసవి తాపం తో ఆకలితో ఉన్న భక్తులను సేద తీర్చడానికి సహకరించిన దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు భక్తులు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు రంగ శేఖర్, మీలా సోమయ్య,కార్యవర్గ సభ్యులు సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి.....



**. కోదాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**

శనివారం పట్టణంలోని ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు డాక్టర్ జూకూరి సంజీవ్ కుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో సమ్మేళన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బలుసుపాడు గురుధాం ఆశ్రమ స్థాపకులు గెంటేల వెంకటరమణ, విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భేరి సునీత రెడ్డి, ఆర్ఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర సహకార్యవాహ ఎర్ర నర్సింగ్ లతో పాటు మరెందరో వక్తలు రానున్నట్లు తెలిపారు. స్వామీజీ అనుగ్రహ భాషణం, హనుమాన్ చాలీసా పారాయణం, వక్తల ప్రసంగం సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, హిందూ ధర్మ రక్షణ మరియు సంస్కృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ హిందూ సమ్మేళనంలో భాగస్వామ్యులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవుల రంగారావు, కొత్త రామారావు, బస్వోజు పుల్లయ్య చారి, కాజులూరి రామకృష్ణ, అక్కిరాజు యశ్వంత్, రణబోతు వెంకటరెడ్డి, సంఘపు సాయికిరణ్, చల్లా లక్ష్మీనారాయణ, గోధుమల హనుమాచారి పాల్గొన్నారు.

## ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి..



**... కోదాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జంట కార్యాచరణ సమితి కోదాడ యూనిట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో శుక్రవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. టీఎన్జీవో అధ్యక్షుడు గడ్డం చిరంజీవి ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 2వ పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని, సిపిఎస్ స్కీమ్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేసి ఉద్యోగులకు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యం కోసం హెల్త్ కార్డులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం చిరంజీవి, తీగల నరేష్, రావెళ్ల సీతారామయ్య, వేనేపల్లి శ్రీనివాసరావు, బంధం వెంకటేశ్వర్లు, ఆర్సి రెడ్డి,రామ నరసయ్య, బడుగుల సైదులు, పాండురంగాచారి, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**మునగాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



:రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు.రోడ్డు భద్రతా వారోత్సవాల లో సందర్భంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపవద్దని , ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కోరారు. కారు నడిపేవారు విధిగా సీటు బెల్టు పెట్టుకుని ప్రయాణించాలని కోరడం జరిగింది.వాహనదారులు అతివేగం గా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయవద్దని , సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని ఆటోలలో పరిమితికి మించి ప్రయాణించ వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేందర్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తతతోనే చోరీల నియంత్రణ : ఎస్సై లింగారెడ్డి



రాజాపేట ఏప్రిల్ 17 ప్రభాతవా

గ్రామాలలో చోరీల నియంత్రణ కేవలం అప్రమత్తతతోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలని రాజపేట ఎస్సై లింగారెడ్డి అన్నారు. రాజాపేట మండలం పుట్టగూడెం కొండ్రెడ్డి చెరువు రాజాపేట నరసాపురం తదితర గ్రామాల్లో గ్రామస్తులతో కలిసి ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అపరిచితులను నంబరు లేని వాహనాల సమాచారాన్ని అనుమానాస్పద వ్యక్తుల వివరాలను వెంటనే సంబంధిత గ్రామపంచాయతీ పోలీసులకు లేక తనకు తెలియజేయాలని అన్నారు. ఆరుబయట నిద్రించడం తప్పని పరిస్థితుల్లో ఇతర గ్రామాలకు వెళ్తే విలువైన వస్తువులు బంగారు వెండి నగదును ఇండ్లలో ఉంచరాదన్నారు. గ్రామస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. వేసవి కాలంలో గ్రామాల్లో దొంగతనాల జరిగే అవకాశాలు కొంచెం ఎక్కువగా ఉండొచ్చు. అందుకే గ్రామస్థులు కొంత జాగ్రత్తగా ఉండటం చాలా అవసరం అని వివరించారు. ఇంటి తలుపులు,




కిటికీలు బలంగా ఉండేలా చూసుకోవాలని, రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా లాక్ చేయాలన్నారు. బయటకు వెళ్తే ఇంటిని ఖాళీగా వదిలిపెట్టకుండా పొరుగువారికి చెప్పాలని, విలువైన వస్తువులు (బంగారం, నగదు) ఇంట్లో కాకుండా బ్యాంకులో ఉంచడం మంచిదని తెలిపారు .ఇంటి బయట, లోపల లైటింగ్ బాగా ఉండేలా ఏర్పాటు చేయాలని, గ్రామంలో కొత్తగా కనిపించే అనుమానాస్పద వ్యక్తులపై గమనిక పెట్టాలని, అనుమానం ఉన్నప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రాత్రి సమయాల్లో ఒంటరిగా తిరగకుండా ఉండాలని, గ్రామంలో నైట్ వాచ్ (రాత్రి గస్తీ) ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి వీధిలో ఒకరికొకరు సహాయం చేసుకునే విధంగా గ్రూపులు ఏర్పాటు చేయాలని ఎస్సై వివరించారు. అత్యవసర పరిస్థితుల కోసం పోలీస్ నంబర్లు అందరికీ తెలియజేయాలని సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మొబైల్ ఫోన్లలో ఎమర్జెన్సీ నంబర్లు సేవ్ చేసుకోవాలని ఎస్సై లింగారెడ్డి తెలిపారు.

## దొంగల ముఠా గుట్టురట్టు-

జనగామ టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :

రాత్రి సమయాల్లో తాళంవేసి ఉన్న ఇండ్లు లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు సభ్యుల అంతర్‌జిల్లా దొంగలముఠాను జనగామ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి సుమారు రూ.4. 50లక్షల విలువైన 28.565 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా కొండపాకకు చెందిన గరిపల్లి సత్యనారాయణ (47), గొడుగు నాగరాజు (38) వృత్తిరీత్యా డెకరేషన్ పనులు చేస్తుంటారు. నిందితుడు సత్యనారా యణపై గతం లో హైదరాబాద్‌లోని ముషీరా బాద్, ఎల్బీనగర్, మల్కాజిగిరి, సిద్దిపేట తదితర ప్రాంతాల్లో పలు దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. జనగామ రైల్వేస్టేషన్ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగు తున్న వీరి ని గస్తీ నిర్వహిస్తున్న ఎస్ఐ ఎం.భరత్ తన సిబ్బందితో కలిసి నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, గుండ్లగడ్డ ప్రాంతంలో వారు ఇద్దరూ చేసిన దొంగతనాన్ని అంగీకరించా రనీ, వారి వద్దనుంచి రెండు బంగారు గొలుసులు 15.674 గ్రాములు, బంగారు ముక్కుపుడక 5.024గ్రాములు రెండుజతల బంగారు చెవికమ్మ లు, బుట్టలు 7.867గ్రాములు మొత్తంగా 28. 565 గ్రాములు (విలువ సుమారు రూ.4.50 లక్షలు). ఉంటుందని పోలీసులు తెలిపారు

## మహా అన్నప్రసాదం..

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 17



శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో అమావాస్య శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. అర్చకుడు ఉత్తరపల్లి అనంతాచార్యుల ఆధ్వర్యంలో పూజలు జరగగా, అన్నప్రసాద కార్యక్రమాన్ని గడగోజు యాదమ్మ, పెండోట సోము ప్రారంభించారు. శుక్రవారం అన్నప్రసాదానికి రాజపాక సత్యం-సుజాత, దాసోజు వెంకటాచారి-యశోద లక్ష్మీ, తల్లోజు శేఖరాచారి-శారద దాతలుగా సహకరించారు. కార్యక్రమంలో 200 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. మహాన ప్రసాద కార్యక్రమం ఫౌండర్ గడగోజు సత్యనారాయణాచారి మాట్లాడుతూ దాతలు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి మే 1 పౌర్ణమి సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించి, భక్తులు పాల్గొనాలని కోరారు.

## బిక్షం మృతికి డాక్టర్ ప్రసన్నరాజు సంతాపం

కట్టంగూర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త,

మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఊట్కూరు బిక్షం అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ గ్రామాన్ని సందర్శించి బిక్షమృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి బిక్షం సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, నల్గొండ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ గుండాల మల్లేష్ గౌడ్ , చెరుకు వెంకటాద్రి, యాతాకుల సోమన్న, చెవుగోని శంకర్, వార్డు మెంబర్ నిమ్మనగోటి శివ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింత ధనరాజ్, మల్లికార్జున్, ముసుకు శంకర్, బెస్త వెంకన్న, ముసుగు పెద్ద శంకర్, సుక్క బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కామినేని బైపాస్ వద్ద ప్రమాదం..

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 17



నార్కెట్‌పల్లి సమీపంలోని కామినేని బైపాస్ వద్ద హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి లోయలో పడిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వాహనంలోని ప్రయాణికులకు ప్రాణాపాయం లేకపోయినా, కొంతమందికి స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది

## పోషకాహార వారోత్సవాలు




కట్టంగూర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త,

ప్రభుత్వం చిన్నారులకు అందజేసే పౌష్టికాహారాన్ని సక్రమంగా అందేలా అంగన్వాడీ సిబ్బంది పర్యవేక్షణ చేయాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ సూచించారు. శుక్రవారం కట్టంగూర్ మండలం కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీ అంగన్ వాడి కేంద్రం లో ఏర్పాటు చేసిన పోషణ అభినయ్ పోషక పక్షం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు పోషకఆహారం పిల్లలకి సక్రమంగా అందించాలి అని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి, మహిళా శక్తి హాబ్ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, వార్డు సభ్యులు ఏనుగు సైదులు, మైనం ఉమా అంబేద్కర్ , అంగన్వాడీ టీచర్లు తొట్ల మంగమ్మ, మేకల బిక్షమమ్మ, ఎరుకల పద్మ, సంధ్య, శోభారాణి, సైదమ్మ అంగన్వాడీ సిబ్బంది పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు చిన్నారి విద్యార్థి సహాయం



కట్టంగూర్, ఏప్రిల్ 17, ప్రభాతవా ర్త

కట్టంగూర్ మండల పరిధిలోని మల్లారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మెటి తిరుమలేష్ గౌడ్ కుమారుడు వికాస్ ప్రణయ్ (7వ తరగతి) తన యొక్క కిడ్డీ బ్యాంకు పొదుపు డబ్బులు రూ.10వేలను తన తాతగారైన సమ్మెటి బజారుగౌడ్ జ్ఞాపకార్థం... మల్లారం ప్రాథమిక పాఠశాల విస్తరణ నిధికి డొనేట్ చేశారు. పాఠశాల ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మల్లారం గ్రామ సర్పంచ్ పెద్ది నాగమణి మల్లేష్ గౌడ్ కి ఈ యొక్క నగదును అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులోనే ఇంత పెద్ద మనసును చాటుకున్న వికాస్ ప్రణయ్ మనమందరం గర్వించదగ్గ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తితో మరికొందరు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని గ్రామ సర్పంచ్ కోరారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇప్పటికే కొంతమంది దాతలు ముందుకు వచ్చారని వారికి సందర్భంగా గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ నకిరేకల్ మండల విద్యాధికారులు అంబటి అంజయ్య, మేక నాగయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ అబ్బగోని శైలజఅనిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ డే-5లో గోల్డెన్ అవర్ ట్రైనింగ్.. ప్రాణాలను కాపాడే అవగాహన



నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 17

నార్కెట్‌పల్లి పట్టణంలో అరైవ్ అలైవ్ డే – 5 కార్యక్రమం సందర్భంగా గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రైనింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ మరియు 108 సిబ్బంది సహకారంతో నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై ప్రజలకు విపులంగా వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే అందించే ప్రాథమిక సహాయం ఎంత కీలకమో తెలియజేశారు .అదేవిధంగా, సిపిర్ ( కార్డియో పుల్మనరీ రెసుసైటేషన్ ) పద్ధతులను ప్రత్యక్షంగా ప్రదర్శిస్తూ, ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించడం ద్వారా ప్రాణాలను ఎలా కాపాడవచ్చో వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే ఇచ్చే సహాయం బాధితుల ప్రాణాలను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఇటువంటి అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అత్యవసర పరిస్థితుల్లో సహాయానికి ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. కార్యక్రమంలో పోలీస్ అధికారులు వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ బిక్షం మృతి

కట్టంగూర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త,



గుండెపోటుతో మునుకుంట మాజీ సర్పంచ్ మృతి చెందారు. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఊట్కూరు బిక్షం (ఎర్ర బిక్షం) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. కాగా బిక్షం గ్రామ సర్పంచిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాడు. అందరికీ తలలో నాలుకలా ఉండీ, ఎంతో ఆప్యాయంగా పలకరించే బిక్షం మృతితో గ్రామములో విషాద ఛాయలు అలముకున్నాయి. మండల వ్యాప్తంగా బిక్షం అభిమానులు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుడు బిక్షమునకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బిక్షం సోదరుడు ఉట్కూరి సురేందర్ పోలీస్ శాఖలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం డివిజన్ కమిటీ ఎన్నికలు.



**సూర్యాపేట, ఏప్రిల్ 17 (ప్రభాత వార్త):**
సూర్యాపేట జిల్లాలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం డివిజన్ కమిటీ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, కార్యదర్శుల సమక్షంలో ఈ ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికల్లో అధ్యక్షురాలుగా ఎస్. మల్లేశ్వరి,ఉపాధ్యక్షులుగా ఎస్కే జహీరం ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, సహాయ కార్యదర్శిగా విను, సంయుక్త కార్యదర్శిగా ఎస్ కె మీరా ఎన్నికైనట్లు తెలిపారు.ఈ మేరకు సంఘం ప్రతినిధులు ఒక ప్రకటన విడుదల చేశారు. అనంతరం మర్యాదపూర్వకంగా సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ ను కలిశారు.వెంట జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి పుల్లయ్య తదితరులు ఉన్నారు.

## చంద్రపాల్ రెడ్డి సేవలు మరువలేనివి



**మాడుగులపల్లి, ఏప్రిల్ 17ప్రభాత వార్త**
మండలంలోని, చిరుమర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచ్ దామిడి చంద్ర పాల్ రెడ్డి (78) ఇటీవల మరణించగా,స్థానిక నాయకుల ద్వారా విషయం తెలిసి, శుక్రవారం వారి చిత్ర పటనికి పూలమాల వేసి, నివాళులర్పించిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి. వారు మాట్లాడుతూ, చంద్రపాల్ రెడ్డి సేవలు కాంగ్రెస్ పార్టీ వారందించిన సేవలు మరువ లేనివని అన్నారు.వారి వెంట ఎమ్మెల్సీ శంకర్ నాయక్,,టీపి సీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, తదితరులున్నారు

## చంద్రా రెడ్డి మృతి తీరని లోటు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 17ప్రభాత వార్త**



మండలంలోని, నారాయణ పురం గ్రామ సర్పంచ్ మల్లె శిరీష లింగారెడ్డి, మామ మల్లె చంద్రా రెడ్డి (90) గుండె పోటుతో మృతి చెందగా విషయం తెలిసి,సీనియర్ కాంగ్రెస్ నాయకుల ం,కాంగ్రెస్ మాజీ మంత్రి,కుందూరు జానా రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## పారిశుద్ధ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుద్ధ పనులను హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రా రెడ్డి పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా హాలియాలోనీ మెయిన్ రోడ్డు లో ఉన్నటువంటి హరితహారం మొక్కలకు చుట్టూ పాదులను తీపించి కలుపు మొక్కలను తీయించారు . అదేవిధంగా పేరురూ రోడ్డులో నీ పంట కాలువ వెంబడి ఉన్న మట్టి కుప్పలను ,రాళ్లను, చెత్తాచెదారం ను శానిటేషన్ సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రం చేపించారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలు పరిష్కరించాలి

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:**
ధాన్యం కొనుగోలు ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాలలో రైతులకు సకాలంలో బస్తాలు అందగా కాటాలు వేయక ఇబ్బందులు పడుతున్నారని ఏ టైం లో వర్షాలు పడి నష్టపోతామని భయపడుతున్నారని తక్షణమే రైతు సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కోశాధికారి కత్తి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఇబ్రహీంపేట కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించగా రైతులు అనేక సమస్యలు బృందం దృష్టికి తీసుకువచ్చారన్నారు. మ్యాక్స్ వచ్చి కాటాలు వేసిన రైతులను తీరా మిల్లుల వద్దకు చేరుకోగా మిల్లర్స్ యాజమాన్యం తాలు, కచర, ఉన్నాయని ధాన్యం బాగా లేదని పేరుతో కింటాకు రెండు మూడు కేజీలు కట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. రైతులు వ్యవసాయం చేపట్టిన మతల నుండి



విత్తనాలకు కొనుగోలు నుండి పంట చేతికొచ్చి అమ్ముకునే వరకు అందరి చేతుల్లో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు మారిన వాళ్ల పాలనా విధానం నేటికీ మారలేదని తక్షణమే రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, అధ్యక్షులు పూల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు ప్రసాద్ రెడ్డి, వెంకన్న, వెంకటేశ్వర్లు, రాములు తదితరులు ఉన్నారు

## కొత్తపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:**
అనుముల మండలం కొత్తపల్లిలో సర్పంచ్ అలుగుల బ్రహ్మ రెడ్డి సూచన మేరకు 1, 2 అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షంలో భాగంగా శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ విజయలక్ష్మి ్మ పాల్గొని మాట్లాడుతూ స్థానికంగా దొరికే చిరు ధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు కూరగాయ లు, ఎక్కువగా ఆహారంలో ఉండేలా చూసుకోవాలని సమతుల ఆహారం తీసుకోవడం వల్ల పిల్లలు పెద్దలు అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే పిల్లలు పెద్దలు ఆహారం తినే ముందు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలా తీసుకున్నప్పుడు సరైన పోషకాలు మన శరీరానికి అందుతాయని, పరిశుభ్రమైన త్రాగునీరు ఎక్కువగా తీసుకో వాలని తెలియజేశారు. కిశోర



బాలికలకు ఐరన్ క్యాల్షియం ఫుడ్ ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. తదుపరి బాలబాలికలచే ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు కొత్తపల్లి ఉపసర్పంచ్ గార్లపాటి గోవర్ధన్, బిల్ కలెక్టర్ ఉడుతూరి సునీత ప్రభాకర్ రెడ్డి,గవర్నమెంట్ ఏ సి డి పీ ఓ సువర్ణ, సూపర్వైజర్ రమాదేవి ,విజయలక్ష్మి ్మ, వార్డు మెంబర్ స్పందన,అంగన్వాడి టీచర్స్ వజ్రమ్మ, గోవిందమ్మ, తల్లిదండ్రులు , కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## టీ జీ ఈ జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 17**
మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కృష్ణయ్యకు పి ఆర్ టి యు అధ్యక్షులు పాంపాటి శ్రీనివాసులు వినతి పత్రం అందజేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు అధ్యక్షులు పాంపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ జూన్ 2 వరకు పార్క్ 51 శాతం ఫిట్మెంట్ అమలు చేయాలని పెండింగ్ బిల్లులను రెండు విడతల్లో చెల్లించాలని మే ఒకటి నుండి హెల్త్ కార్డులు అమలు



చేయాలని సిపిఎస్ విధానం రద్దు చేసి ఓ పి ఎస్ ఇయ్యాలని పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి వెంకన్న, హెచ్ఎం గౌతమ్, గుండ్ల కోటయ్య, సైదులు,లి అంజయ్య, ఎంఆర్ఎఫ్ గౌతం కర్ణాటీ శ్రీను కుమార్ , రామారావు, విజయలక్ష్మి ్మ, రామ్మోహన్, శివప్రసాద్, జ్యోతి,ఝాన్సీ,పూర్ణిమ, స్వాతి, పుష్పలత, సీనియర్ అసిస్టెంట్ మోహన్ కృష్ణ, పగిళ్ల సైదులు, శశి కుమార్ రెడ్డి, తాసిల్దార్ సిబ్బంది తదితరులు

## జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే కు మిల్లర్స్ ఆధ్వర్యంలో సన్మానం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**
పట్టణంలోని ఏ.ఆర్.సి. ఫంక్షన్ హాల్లో శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలోప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఖిఅరైవ్ అలైవ్ ఖి వారోత్సవాలలోరోడ్డు భద్రత, గోల్డెన్ అవర్, సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కు మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి (బాబి),ఉపాధ్యక్షులు గోళ్ళ రామశేఖర్, కోశాధికారి గందె రాములు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐలు నాగభూషణ్ రావు, సోమ నరసయ్య, రైస్ మిల్లర్లు తదితరులు ఉన్నారు.

## టీ జీ ఈ జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 17**
మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కృష్ణయ్యకు పి ఆర్ టి యు అధ్యక్షులు పాంపాటి శ్రీనివాసులు వినతి పత్రం అందజేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు అధ్యక్షులు పాంపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ జూన్ 2 వరకు పార్క్ 51 శాతం ఫిట్మెంట్ అమలు చేయాలని పెండింగ్ బిల్లులను రెండు విడతల్లో చెల్లించాలని మే ఒకటి నుండి హెల్త్ కార్డులు అమలు చేయాలని సిపిఎస్ విధానం రద్దు చేసి ఓ పి ఎస్ ఇయ్యాలని పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి వెంకన్న, హెచ్ఎం గౌతమ్, గుండ్ల కోటయ్య, సైదులు,లి అంజయ్య, ఎంఆర్ఎఫ్ గౌతం కర్ణాటీ శ్రీను కుమార్ , రామారావు, విజయలక్ష్మి ్మ, రామ్మోహన్, శివప్రసాద్, జ్యోతి,ఝాన్సీ,పూర్ణిమ, స్వాతి, పుష్పలత, సీనియర్ అసిస్టెంట్ మోహన్ కృష్ణ, పగిళ్ల సైదులు, శశి కుమార్ రెడ్డి, తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వా డీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

త్రిపురారం,ఏప్రిల్ 17. ప్రభాతవార్త:.



చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు బలవర్ధకమైన పోషక విలువలతో కూడిన పోషక పదార్థాలను అందించడంతోపాటు ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించి అంగన్ వా డీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని దామరచర్ల సిడిపిఓ నూనె చంద్రకళ అన్నారు. పోషణ్ పక్షోత్స వంలో భాగంగా శుక్రవారం మండలంలోని చెన్నాయిపాలెం సెక్టార్ పరిధిలోని హర్యా తండా అంగన్ వా డీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ పక్వాడా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరేళ్ల వయసు వరకు మెదడు అభివృద్ధికి సరైన పోషణ, శారీరక,మానసిక ఎదుగుదలతో పాటు పోషణ ప్రేరణ ఆటలు సంభాషణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అక్రమ దత్తత, బాల్యవివాహాల నిరోధం తదితరములపై అవగాహనతో కూడిన అప్రమత్తత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ధనావత్ బిచ్చు నాయక్, రఘునాయక్, సూపర్ వై జర్ ఎన్. వెంకటమ్మ, ఉపసర్పంచ్ మంగ్తనాయక్, పంచాయతీ కార్యదర్శి సజ్జల పుల్లారెడ్డి, ఏఎన్ఎం పుష్పలత, అంగన్ వా డీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు. పారదర్శక సేవలందించాలి... సమగ్ర శిశు అభివృ ద్ధి పథకం ( ఐసి డిఎస్ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్ వా డీ కేంద్రాలలో లబ్ధిదారులకు పారదర్శక సేవలు అందించాలని సర్పంచ్ రాయనబోయిన పుల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం బొర్రాయి పాలెం లో నిర్వహించిన పోషణ్ పక్వాడా కార్యక్రమంలో సూపర్ వైజర్ గోపిశెట్టి మల్లేశ్వరి తో కలిసి ఐదేళ్ల పూర్తయిన పిల్లలకు ప్రీ స్కూలు సర్టిఫికెట్లు అందించి గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలకొండ శేఖర్, పంచాయతీ కార్యదర్శి గజ్జె ల అనిత, ఏఎన్ఎం జ్యోతి, అంగన్ వా డీ టీచర్లు కవిత, జయశ్రీ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల గడువు పొడిగింపు.

త్రిపురారం, ఏప్రిల్ 17. ప్రభాతవార్త:.

నల్గొండ జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో అర్హులైన ఎస్సీ నిరుద్యోగ యువత స్వయం ఉపాధి రంగాలలో రాయితీ రుణ సౌకర్యం పొందేందుకు ఈనెల 23 లోగా అభ్యర్థులు నిర్దిష్ట అంతర్జాలంలో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ 202520 26 ఆర్థిక సంవత్సరానికి రివైజ్ ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక ద్వారా అర్హులైన అభ్యర్థులు పశుసంవర్ధక శాఖ పథకం రెండు పాడి గేదెల కొరకు 70!! రాయితీతో ఈనెల 16 నుండి 23 వరకు నిర్దిష్ట పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని అవసరమైన దృ వపత్రాలను జత చేసి తమ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఎంపిక విధానం పథకం నిర్వాహకులు నిర్దేశించిన మార్గదర్శకాలమేరకు జరుగుతుందన్నారు.

## సి పి ఆర్ ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు

నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 17

ప్రమాదం జరిగిన మొదటి గంటలోనే" గోల్డెన్ అవర్ " గా గుర్తించి గంటలోపే క్షతగాత్రులకు సిపిఆర్ ద్వారా ప్రథమ చికిత్స అందించడం వల్ల వారి ప్రాణాలను కాపాడవచ్చని నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రోడ్డు భద్రత వారోత్స వాలను శుక్రవారం నిడమనూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ముందు నిర్వహించారు.108 అంబులెన్స్ సిబ్బందితో, ప్రోగ్రాం కు వచ్చిన ప్రజలతో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రథమ చికిత్స అందించి దగ్గర్లో ఉన్న ఆస్పత్రిలో చేర్పించడం వలన ప్రాణాలను కాపాడవచ్చు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మన బోయిన సత్యనారాయణ, బొజ్జ పుల్లయ్య నరేందర్, రమేష్,, పోలీస్ సిబ్బంది, ప్రోగ్రాంకు వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్ సిఆర్ ప్రాంతంలో రూల్ ఆఫ్ లా పాటించాలి

కార్మికులపై అణిచివేత,హక్కుల ఉల్లంఘన తగదు ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి

భువనగిరి రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త



నేషనల్ క్యాపిటల్ కారిడార్ ఎన్.సి.ఆర్(ఢిల్లీ హర్యానా ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ )పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని, 8 గంటలపనికి బదులు13,14 గంటలు పని చేయించుకుంటూ కనీస వేతనాలు ఇవ్వడం లేదని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేస్తూ,కార్మిక వర్గం యూనియన్ లతో నిమిత్తము లేకుండా ఎన్ సిఆర్ ప్రాంతంలో సమ్మె చేయడంతో అక్కడున్న అధికార యంత్రాంగం పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికుల కుటుంబాలపై దాడులు నిర్వహించి అక్రమ కేసులను బనాయించడం దారుణమని అన్నారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు బృందం పర్యటించిందని మామిడి వెంకట్ రెడ్డి తెలిపారు. కార్మికులకు అండగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఉంటుందని తెలిపారు. ఢిల్లీ,రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ హర్యానా, రాష్ట్రాలలో పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికులపై జరుగుతున్న అణిచివేత మానవ హక్కుల ఉల్లంఘనను ఐలు తీవ్రంగా ఖండిస్తుంది వెంటనే ఈ దాడులను, మానవ హక్కుల ఉల్లంఘనను ఆపాలని రూల్ ఆఫ్ ల్యాను పాటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐ లు జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదువ్వా సోమయ్య, అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండి నిహాల్, సీసా శ్రీనివాస్, సూద గాని శ్రీహరి, చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్, ఐలయ్య, మల్లేష్, జిట్టా భాస్కర్ రెడ్డి, ఎండి హమీద్, చింతల రాజు పాల్గొన్నారు

## కోఆప్షన్ ఎన్నికకు ఒక దరఖాస్తు

మోత్కూర్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త



మోత్కూర్ మున్సిపల్ కో ఆప్షన్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం వరకు ఒక దరఖాస్తు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ తెలిపారు.

## బీఆర్ఎస్ నేత మల్లారెడ్డిని పరామర్శించి మాజీ ఎమ్మెల్యే

గుండాల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



:మండలంలోని సూరెగూడెం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆలేటి మల్లారెడ్డి తల్లి మరణం స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మల్లారెడ్డి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని ఆత్మస్థైర్యం కల్పించారు. ఈ కష్టకాలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని హామీ ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మండడి రామకృష్ణారెడ్డి, ఎండి ఖలీల్, అంజిరెడ్డి, మాదరబోయిన శ్రీను, గిరికత్తుల శ్రీను, రాజు , రమేష్, మాధవరెడ్డి, సతీష్, ఐలయ్య, ఎల్లయ్య, లక్ష్మారెడ్డి, యాదయ్య, రాజు తదితరులు హాజరై మల్లారెడ్డి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## నీటి సామర్థ్యాన్ని పెంచాలని ఎమ్మెల్యేకు వినతి

భువనగిరి రూరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త



వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందులు కలగకుండా నీటి సామర్థ్యాన్ని పెంచాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరు ద్వారా భువనగిరికి సరఫరా అవుతున్న ప్రధాన పైప్లైన్ అనేక ప్రాంతాల్లో లీకేజీలకు గురై మీరు వృధాగా పోతుందని అన్నారు.వెంటనే మరమ్మత్తులు చేపట్టి నీటి సరఫరాను పెంచాలని విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తంగళ్ళపల్లి శ్రీ వాణి, కౌన్సిలర్లు జాలిగం విగ్నేష్, తాహేర బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితే భయం వద్దు సిపిఆర్ తో ప్రాణం రక్షిద్దాం

నాగార్జునసాగర్ ప్రభాతవా ఏప్రిల్ 17



రోడ్డు భద్రత వారోత్స వాలలో భాగంగా శుక్రవారం పైలాన్ కాలనీలోని హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద వాహనదారులకు మరియు స్థానిక ప్రజలకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఎలా కాపాడాలనే అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పట్టణ ఎస్ఐ ముత్తయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణనష్టం జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రాథమిక చికిత్సపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.కమల నెహ్రూ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ జయంత్ మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు,గుండెపోటు వచ్చినప్పుడు లేదా నీటిలో మునిగినప్పుడు మొదటి కొన్ని నిమిషాలు అత్యంత కీలకమని,ఆ సమయంలో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తినప్పుడు వైద్య సహాయం అందేలోపు గుండెపై ఒత్తిడి కలిగించే విధానాన్నివివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పెట్రోల్ బంక్ యాజమాన్యం,భారీ సంఖ్యలో వాహనదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## టి జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుక్ ఫండ్

"ఏప్రిల్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకల సందర్భంలో హైదరాబాద్లోని ఆర్టీసీ కళాభవన్ లో జరిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకల సందర్భంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ బద్దంగా అందించిన హక్కులను ఉపయోగించుకొని ఉన్నత స్థాయిలో ఎదిగిన అంబేద్కర్ వాదులు బాబా సాహెబ్ అంబేద్కర్ చదువు కొరకు స్కాలర్షిప్ ను అందించిన బరోడా మహారాజ్ షాయాజిరావు గైక్వాడ్ (బరోడా సంస్థానాధీశుడు) స్ఫూర్తితో ప్రేరణ పొందిన ఉన్నత ఉద్యోగ స్థానంలో ఉన్నటువంటి వ్యక్తుల సహకారంతో టీ జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వేదిక ద్వారా టి జి ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి చేతుల మీదుగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఐదుగురు పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల బుక్ ఫండ్ ను అందించడం జరిగింది. ఈ పారితోషికం ఎస్. అశ్విని కుమార్ (ఎంఎస్సీ అగ్రికల్చర్)( యూ పి పి ఎస్ సి ఆస్పరెంట్), ఎస్. మనీషా (పారామెడికల్ కోర్స్ ), కే. సాయి ( బి.ఎడ్), కే. శంకర్ (ఎంటెక్) లు అందుకున్నారు. వల్లూరి బాబు జీడిమెట్ల డిపో ఏ డి సి కుమారుడు అయిన వల్లూరి అర్జున్ తెలంగాణ స్టేట్ కిక్ బాక్సర్ ఛాంపియన్ , ఎం అంజలి జీడిమెట్ల డిపో కండక్టర్ ఇంటర్నేషనల్ ఆర్చరీ విభాగంలో గోల్డ్ మెడలిస్ట్ , పి సుస్మిత స్వరాజ్ జీడిమెట్ల డిపో ఏ డి సి ఎల్.ఎల్.బి గోల్డ్ మెడలిస్ట్ వీరికి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మెమొంటో తో టి జి ఆర్ టి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ కుష్రో ఖాన్ , వెంకన్న , సొలమన్ రాజ్, రాజశేఖర్ మరియు రంగారెడ్డి రీజినల్ మేనేజర్ శ్రీలత , సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సుచరిత, చీఫ్ పర్సనల్ మేనేజర్ ఉషాదేవి గార్ల చేతుల మీదుగా వీరికి ఘనంగా సత్కారం చేయడం జరిగిందికంటం కృష్ణ, రాష్ట్ర చైర్మన్ రాజయ్య నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి బాబు, అధికార ప్రతినిధి పాకాల ప్రభాకర్, రాష్ట్ర కోశాధికారి లాలయ్య, కరీంనగర్ జోనల్ కన్వీనర్ గద్దం తిరుపతి, మహిళా నాయకురాలు లలిత, గ్రేటర్ హైదరాబాద్ జోన్ సెక్రెటరీజనల్ ప్రెసిడెంట్ సూర్య నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.